

# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

శనివారం 27 సెప్టెంబర్ 2025 పేజీలు : 10



## భూమికోసం,భుక్తి కోసం పోరాడిన దీర వనిత చాకలి ఐలమ్మ

చాకలి ఐలమ్మ 130 వ జయంతిని పురస్కరించుకొని వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలు, ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా భూమికోసం ,భుక్తి కోసం పోరాడిన దీర వనిత చాకలి ఐలమ్మ అని సంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం సంగారెడ్డి కలెక్టరేట్లో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

## ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రొసైడింగ్ అధికారుల పాత్ర కీలకం

జీపీ ఎన్నికలకు 4220 పోలింగ్ కేంద్రాలు

ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికలకు 1052 పోలింగ్ కేంద్రాలు

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్







## ప్రజా రక్షనే ధ్యేయంగా పని చేయాలి

- రానున్న నాలుగు రోజుల్లో జిల్లాలో భారీ.. నుండి అతి భారీ వర్షాలు పడతాయి
- మంజీరా నది, హల్దీ పరివాహక ప్రాంత .. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- అధికారుల అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు.. ఏ ఇబ్బంది వచ్చినా వెంటనే స్పందించాలి
- పొంగిపొర్లుతున్న కల్వర్టులు వాగులు దాటే ప్రయత్నం చేయవద్దు
- లోతట్టు ప్రాంత ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలి
- భారీ వర్షాలకు ప్రాజెక్టులలో క్రమేపి నీటిమట్టం పెరిగే అవకాశం
- ప్రజలు అత్యవసరం అయితేనే ఇళ్ళ నుండి బయటకు రావాలి
- జనజీవనం స్తంభించిపోకుండా, ప్రజలకు అసౌకర్యం కలుగకుండా తక్షణ చర్యలు.. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

## స్థానిక ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ :** ప్రిసైడింగ్ అధికారులు అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణనిబం ధనలు పాటిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కు హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ. ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని అన్నారు. అన్ని అంశాలపై అవగాహన పెంచుకొని అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఏవైనా అనుమానాలు, ఇబ్బందులు ఉంటే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఓటర్లకు ఇబ్బంది రాకుండాపోలింగ్ కేంద్రాల వద్ద సరిపడా స్ట్రాంగ్ రూములు, బ్యాలెట్ బాక్సులు, తాగునీరు, మరుగుదొడ్లు, వీల్ చైర్లు తదితర సౌకర్యాలతో పాటు ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామగ్రి ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎన్నికల వేళ పొరపాట్లకు తావివ్వకుండా ప్రతిక్షణం అప్రమత్తంగా ఉంటూ పారదర్శకంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ. హ్యాండ్ బుక్ లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. సందేహాలు నివృత్తి చేసుకొని ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా కృషి చేయాలన్నారు. చెక్ లిస్ట్ తయారు చేసుకుని నిబద్ధతతో పనిచేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈవో, మాస్టర్ ట్రైనర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలకు హాజరైన ఎమ్మెల్యే

**వనపర్తి :** వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గురువారం పలు శుభకార్యాలకు హాజరయ్యారు.ఐదు మంది యువకులు కలిసి వనపర్తి పట్టణంలోని టీచర్స్ కాలనీ మెయిన్ రోడ్డు పై ఏర్పాటు చేసుకున్న స్కూటీల విక్రయ షోరూంను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నం చేస్తూనే ఇలాంటి స్వయం ఉపాధి అవకాశాలను అందుపుచ్చుకున్న యువకులను ఎమ్మెల్యే అభినందించారు. సమిష్టిగా ఏర్పాటు చేసుకున్న ఈ షోరూం వలన ఈ యువకుల భవిష్యత్తు బాగుంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అనంతరం పట్టణంలోని ఓ గార్డెన్ లో పెద్దమందడి మండలానికి చెందిన మహమ్మద్ అలీ కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.అనంతరం చిట్యాలలో గల ఓ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన రేవల్లి మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పర్వతాలు మనమడి డోలారోహణ కార్యక్రమాన్ని హాజరైన ఎమ్మెల్యే చిన్నారిని మౌనిక, అనూప్ కుమార్ లను ఆశీర్వదించారు.కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం కమిషనరేట్‌లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు.

**మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి చాకలి ఐలమ్మ ఒక ప్రతీక :**
**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**గోదావరిఖని:** తెలంగాణ వీర వనిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఈరోజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులు, సిబ్బంది పోలీస్ కమిషనరేట్ కార్యాలయం భవనం వద్ద ఏర్పాటు చేసిన చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈసందర్భంగా సీపీ మాట్లాడుతూ.... పెత్తందార్ల దురాగతాలను, ఆనాటి నిరంకుశ రజాకార్లకు, దేశ్ ముఖ్ లకు వ్యతిరేఖంగా మొక్కవోని ధైర్యంతో ఐలమ్మ ఎదిరించిన తీరు అందరికీ ఆదర్శమని ఐలమ్మ పోరాటాలను కొనియాడారు. ఆమె చేసిన పోరాట ఉద్యమమే తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తి అని అన్నారు. మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి ప్రతిక అని మహిళలందరూ ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ , ఏ ఓ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ లు భీమేష్, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్, వామన మూర్తి, సీపీఓ సిబ్బంది, వివిధ వింగ్స్ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## వీర వనిత చాకలి ఐలమ్మ

**కమాన్ పూర్ :** రజాకారులను గడగడ లాడించిన వీర వనిత చాకలి ఐలమ్మ అని రజక సంఘం అధ్యక్షుడు జంగేపెల్లి వెంకటేశం అన్నారు.కమాన్ పూర్ రజక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ వీర నారి చాకలి చిట్యాల ఐలమ్మ 130 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ నైజాం సర్కార్ కు ఎదురొడి పోరాటం చేసిన ఘనత ఐలమ్మదే అని పేర్కొన్నారు. ఐలమ్మ మన కులానికి చెందిన ఆమె ఘనత మరువలేనిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో రజక సంఘం అధ్యక్షులు జంగపల్లి వెంకటేశం ఉపాధ్యక్షులు జంగపల్లి ఎల్లయ్య కనుకయ్య .చిన్న రవి..అజయ్ సారయ్య కొమురయ్య అనిల్ నాగరాజు సాయి సతీష్ తిరుపతి శంకర్ వెంకటేష్ లక్ష్మణ్ మల్లేష్ పెనుగొండ రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలి

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..**

**జయశంకర్ భూపాలపల్లి :** చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం వీరనారి, శ్రామిక పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా భూపాలపల్లి నియోజకవర్గం శాయంపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ముందుగా ఐలమ్మ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల హక్కుల కోసం భూస్వాముల అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడి, బహుజన ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి మార్గం చూపారన్నారు. ఆమె ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం రజక సంఘం నేతలు ఎమ్మెల్యేకు మిఠాయి తినిపించి వేడుకలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## బాంచన్‌నీ కాల్మొ మొక్కుతా అన్న ప్రజలతో బందూక్ పట్టించిన చాకలి ఐలమ్మ

**పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ కు మంత్రి వాకిటి శ్రీహరి ఘన నివాళి**

**హైదరాబాద్ :** బాంచన్ నీ కాల్మొ మొక్కుతా అన్న ప్రజలతో బందూక్ పట్టించిన పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.గాంధీ భవన్లో వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పులా మలవేసి నివాళులు అర్పించారు.చాకలి ఐలమ్మ వారసులతో కలిసి కేక్ కట్ చేసారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మినరల్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ కుమార్,మెట్టు సాయి కుమార్, ఐలమ్మ వారసురాలు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ 130 జయంతి సందర్భంగా చాకలి ఐలమ్మ వారసులం మేము అని గర్వంగా చెప్తానుబాంచన్ నీ కాల్మొ మొక్కుతా అన్న ప్రజలతో బందూక్ పట్టించిన పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఇంత టెక్నాలజీ ఉన్న ధైర్యం చేయలేని పరిస్థితులు మనవి....అప్పట్లో ఆమె చేసిన పోరాటం స్ఫూర్తిదాయకంఅన్ని వర్గాల ప్రజలు ఆమె బాటలో నడవాలి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో తెలంగాణ మలి దశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడిందన్నారు. రాష్ట్రం ఈరోజు ఇలా ఉందంటే అది ఐలమ్మ స్ఫూర్తి ఐలమ్మ కేవలం ఒక సామాజిక వర్గానికి చెందిన వారు కాదు అన్ని సామాజిక వర్గాలకు చెందిన వారు...ఐలమ్మ జయంతి ఉత్సవాల్లో మంత్రిగా పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నాను ఆమె పోరాట స్ఫూర్తిని తీసుకొని ముందుకు వెళ్తా మన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శిక్షణ



మిరుదొడ్డి, సెప్టెంబర్26, (ప్రజాజ్యోతి): రెండవ సాధారణ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో కొనసాగేందుకు ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని ఎంపీడీవో గణేష్ రెడ్డి తెలిపారు. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ హైమావతి ఆదేశాల మేరకు ప్రిసైడింగ్ అధికారులకు శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ ఎన్నికల( సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి) నేపథ్యంలో అధికారులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,చేయవలసిన విధులను వివరించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎన్నికలను పూర్తి చేసే విధంగా శిక్షణను అందించడం జరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రాలలో బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లను ప్రెసిడెంట్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఓటర్లు ఓటు వినియోగించుకునేలా చూడాలని వివరించారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా రెండవ సాధారణ ఎన్నికలు పూర్తయ్యేందుకు పూర్తిస్థాయిలో అధికారులకు శిక్షణ అందించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రవీణ్ బాబు, ఎలక్షన్ ట్రైనర్లు పలువురు పాల్గొన్నారు.

## పండుగలకు ఊరెళితే పోలీసులకు సమాచారం ఇవ్వండి

**అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి**

**రాయపోల్ ఎస్ఐ మానస**



**రాయపోల్ సెప్టెంబర్ 26 :** పండగ నేపథ్యంలో అప్రమత్తత అవసరం బతుకమ్మ, దసరా పండగ సెలవులతో అనేక కుటుంబాలు సొంతూరి బాట పడుతుంటారు. ఇలాంటి తరుణంలో ఇళ్లలో చోరీలు జరిగే అవకాశం ఉంటుంది. అందువల్ల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సిద్దిపేట జిల్లా రాయపోల్ ఎస్సై కుంచం మానస ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దసరా సెలవులకు ఆయా కుటుంబాలు సొంతూర్లకు వెళ్లే ముందు అప్రమత్తంగా ఉండాలన్నారు.తాళం వేసి ఉండే ఇళ్లలో చోరీలు జరిగే అవకాశం ఉందని, దీంతో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తలపై అవగాహన కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఊరికి వెళ్తున్నప్పుడు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి. తద్వారా ఆ ప్రాంతంలో గస్తీ పెంచుతామని బంగారు నగలు, నగదును ఇంట్లో పెట్టి వెళ్లొద్దని సూచించారు. వాటిని బ్యాంకు లాకర్లో, నమ్మకం ఉన్నవారి వద్ద ఉంచాలన్నారు.ఇంటి ప్రధాన ద్వారం తాళం కనిపించ కుండా డోర్ కటన్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి ఇంటికి సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్, సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం, సీసీ కెమెరాలు అమర్చుకోవాలని గుర్తు చేశారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ ఐ మానస పేర్కొన్నారు.

# తిరుగుబాటు తత్వానికి, ప్రతిఘటన పోరాటానికి స్ఫూర్తి ఐలమ్మ..

ఘనంగా ఐలమ్మ జయంతి వేడుకలు..
బహుజనుల కోసం
బంధుకులు పట్టి..
సమానత్వం కోసం పోరాడిన వీరనారి..
తెలంగాణ పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన వీరవనిత.



**అల్లాదుర్గం సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. భూమి కోసం, భుక్తి కోసం తిరుగుబాటు చేసి నిరంకుశ పాలనపై దండెత్తిన చాకలి ఐలమ్మ పోరాటం, త్యాగం చిరస్మరణీయం. భూ హక్కుల సాధన, ఆత్మగౌరవం కోసం తెలంగాణ రైతాంగ పోరాటస్ఫూర్తి ప్రపంచానికి చాటిన వీరవనిత చాకలి ఐలమ్మ అని రజక సంఘం నాయకులు నర్సింలు, బేతయ్య లు అన్నారు. తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు శుక్రవారం మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని ఐబి చౌరస్తాలో ఆమె చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనలో రైతులు ఎదుర్కొన్న వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. భూమికోసం భుక్తి కోసమే కాకుండా ఆత్మగౌరవం, సమానత్వం కోసం భూమిపై హక్కుల కోసం పోరాడిన యోధురాలన్నారు. ఆత్మగౌరానికి, మహిళా చైతన్యానికి నిలువెత్తు నిదర్శనం ఐలమ్మని , ఆమె అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని ఆశయాలను కొనసాగించాలని కోరారు. పెత్తందారుల చేతిలో అణిచివేయబడ్డ వర్గాలకు తిరుగుబాటు తత్వాన్ని నేర్పించి ప్రతిఘటించే పోరాటానికి స్ఫూర్తిగా నిలిచిన పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని అన్నారు. తెలంగాణ చరిత్ర మొత్తం త్యాగధనుల అమరత్వమేనని ఆ మహనీయుల ఉద్యమ స్ఫూర్తితోనే తెలంగాణలో ప్రశ్నించే తత్వం అలవడిందన్నారు. నిజాం నిరంకుశ పాలనలో శిథిలమైపోయిన బతుకులను బాగు చేయడానికి వెట్టి చాకిరికి వ్యతిరేకంగా దొరలు జమీందారుల చేతుల్లో బానిసలుగా మగ్గుతున్న బహుజనులకు స్ఫూర్తినిస్తూ నిజాంకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు. ఆనాడు బహుజనుల కోసం పోరాటం చేసిన ఆ మహనీయుల స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు పంచాలనే సంకల్పంతో వీరనారి సబ్బండ వర్గాల ప్రతినిధి చాకలి ఐలమ్మ అని అన్నారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు ఆంజనేయులు, జగన్ ,విట్టల్, తదితరులున్నారు.

# ప్రజా రక్షనే ధ్యేయంగా పని చేయాలి

రానున్న నాలుగు రోజుల్లో జిల్లాలో భారీ
నుండి అతి భారీ వర్షాలు పడతాయి
మంజీరా నది, హల్దీ పరివాహక ప్రాంత
లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
అధికారుల అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు
ఏ ఇబ్బంది వచ్చినా వెంటనే స్పందించాలి
పొంగిపొర్లుతున్న కల్వర్టులు వాగులు దాటే ప్రయత్నం చేయవద్దు
లోతట్టు ప్రాంత ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలి
భారీ వర్షాలకు ప్రాజెక్టులలో క్రమేపి నీటిమట్టం పెరిగే అవకాశం
ప్రజలు అత్యవసరం అయితేనే ఇళ్ళ నుండి బయటకు రావాలి
జనజీవనం స్తంభించిపోకుండా, ప్రజలకు అసౌకర్యం
కలుగకుండా తక్షణ చర్యలు
మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**మెదక్ (ప్రజాజ్యోతి),26 సెప్టెంబర్:** రానున్న 04 రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని మంజీరా నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు.శుక్రవారం పాపన్నపేట మండలం ఘణపురం ఆనకట్ట ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న 04 రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాకు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున ముఖ్యమంత్రి వర్యుల సూచన మేరకు ఆరెంజ్ ఎల్లర్ట్ లో ఉన్న 21 జిల్లాల కలెక్టర్లకు రెవెన్యూ మినిస్టర్ పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి , చీఫ్ సెక్రటరీ టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉంటూ ప్రజలందరినీ అప్రమత్తం చేయాలని ఆదేశించారని తెలిపారు.మన పక్క జిల్లాలో కూడా భారీ నుండి అతి భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో దూర ప్రాంత పర్యటనలు వాయిదా వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.వర్షాల ప్రభావం, నీటి ప్రవాహాల స్థితిపై సమాచారం సేకరించి, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాగులు, వంతెనలు దాటే సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. జిల్లా ప్రజలందరికీ నిరంతరం జిల్లా యంత్రాంగం అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. పొంగి పొర్లుతున్న వాగులు దాటకుండా పటిష్ట బందోబస్తు, బారికేడ్లు ఏర్పాటు చేసేలా పటిష్ట చర్యలు తీసుకున్నట్లు చెప్పారు చెరువులు, వాగులు, నదుల వద్దకు ప్రజలు వెళ్లకుండా నియంత్రిస్తున్నట్లు వివరించారు. క్షేత్రస్థాయిలో విధుల్లో ఉంటూ, అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించా లని, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ యంత్రాంగం యావత్తు అండగా ఉందనే భరోసాను ప్రజలకు కల్పించాలని హితవు పలికారు.

## ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రొసైడింగ్ అధికారుల పాత్ర కీలకం

**జీపీ ఎన్నికలకు 4220 పోలింగ్ కేంద్రాలు**

**ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికలకు 1052 పోలింగ్ కేంద్రాలు**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ (ప్రజాజ్యోతి ) 25 సెప్టెంబర్–:** గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రొసైడింగ్ అధికారుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్ నందు అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, సైన్స్ అధికారి రాజిరెడ్డి తో కలిసి గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహించడంలో భాగంగా ప్రొసైడింగ్ అధికారులకు, రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలతో, అధికారుల నియామకంతో పాటు పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు, బ్యాలెట్ బాక్సుల వినియోగం, శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలను రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ నియమ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని సూచించారు. 2549 మంది ప్రొసైడింగ్ అధికారులకు జిల్లావ్యాప్తంగా ఐదు కేంద్రాలలో శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. గతంలో ఎన్నికలలో నిర్వహించిన అనుభవాల దృష్టిలో పెట్టుకుని బాధ్యతగా విధులు నిర్వహించాలని బ్యాలెట్ బాక్సులు బ్యాలెట్ పేపర్లతో ఎన్నికల నిర్వహణ ఉంటుందని డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో బ్యాలెట్ బాక్సులు సిద్ధంగా ఉంటాయని , ఎన్నికల సామాగ్రిని పరిశీలించు కోవాలన్నారు.ఈ ప్రక్రియ మొత్తం గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా చూడటానికే ఉపయోగపడుతుందన్నారు. గ్రామపంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికలకు గాను 492 గ్రామ పంచాయతీలలో 4220 వార్డులు ఉన్నాయని 4220 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ జరుగుతుందని చెప్పారు., 190 ఎంపీటీసీ 21 జడ్పిటిసి స్థానాలకు గాను 1052 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## రజకులను ఎస్సీ కేటగిరిలో చేర్చాలని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లా. .....

**జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కార్ ...**



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి:** రజకులను ఎస్సీ కేటగిరీలో చేర్చాలని పార్లమెంటులో మాట్లాడానాని కేంద్ర ప్రభుత్వం దృష్టికి సైతం తీసుకు వెళ్లడం జరిగిందని జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ అన్నారు. శుక్రవారం పెద్ద శంకరంపేటలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. దేశంలో 17 రాష్ట్రాల్లో రజకులు ఎస్సీ కేటగిరిలో కొనసాగుతున్నారని 11 రాష్ట్రాల్లో మాత్రం వారికి బీసీలు కేటగిరీలుగా కొనసాగుతున్నారని వారికి అన్యాయం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది అన్నారు.రైతులందరూ ఐక్యమత్యంగా ఉండాలని ఆర్థికంగా సామాజికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాతలు రామచంద్ర చారి వేణుగోపాల చారి మురళి పంతులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయిని మధు నారా గౌడ్ రాజేందర్ గౌడ్ జనార్ధన్ పెరుమాళ్ గౌడ్ పున్నయ్య ఆర్ ఎన్ సంతోష్ కుమార్ రజక సంఘం బాధ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు....

# భగవంతుడు ఇచ్చిన శక్తి మేరకు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా

ఉచితంగా రెండు సంవత్సరాలు తన బిల్డింగ్ డిగ్రీ కళాశాల అందజేసిన మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి భగవంతుడు ఇచ్చిన శక్తి మేరకు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని విద్యా విధానం బాగుంటేనే ప్రగతి బాగుంటుందని ,విద్య సౌకర్యం అందుబాటులో ఉంటే పేద విద్యార్థులందరికీ ఎంతో మేలు జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి అన్నారు .శుక్రవారం ఆయన మండల కేంద్రమైన కౌడిపల్లి లోని తన స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. కౌడిపల్లి మండలానికి డిగ్రీ కాలేజీ లేనందున పరిసర గ్రామాల విద్యార్థులకు మేలు జరుగుతుందని గత ముఖ్యమంత్రి కేసీఆర్ తో చర్చించి కౌడిపల్లికి 2023 సంవత్సరంలో డిగ్రీ కాలేజీని మంజూరు చేయించడం జరిగిందన్నారు. తాత్కాలికంగా ప్రభుత్వ కళాశాలలో దాన్ని కొనసాగించగా గదుల సౌకర్యాలు లేక నర్సాపూర్ మండలం చింతకుంటకు తరలి వెళ్లిపోయిందని దీంతో కౌడిపల్లి మండల పరిసరాల విద్యార్థులకు ఎంతో ఇబ్బంది కలగడంతో తిరిగి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి కౌడిపల్లి కి డిగ్రీ కాలేజీని రప్పించడం జరిగిందన్నారు భవన సౌకర్యాలు లేకపోవడంతో తన సొంత భవనాన్ని రెండు సంవత్సరాలు ఉచితంగా కాలేజీకి ఇవ్వడం జరిగిందని అన్నారు. విద్యా విధానం బాగుంటేనే ఆ ఏరియా బాగుపడుతుందని అదే ఉద్దేశంతో డిగ్రీ కాలేజీని రప్పించడం జరిగిందన్నారు. దసరా పండగ తర్వాత ఇనాగ్రేషన్ చేస్తామన్నారు.



అలాగే మండల కేంద్రంలో నూతనంగా నిర్మితమవుతున్న 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి చివరి దశకు చేరుకుందన్నారు. పనులు పూర్తికాగానే భారీ స్థాయిలో ప్రారంభోత్సవం ఉంటుందని అన్నారు వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో ఎన్నికల్లో మెజారిటీ స్థానాల్లో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ సొసైటీ చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి, నర్సాపూర్ చైర్మన్ రాజు యాదవ్, వైస్ చైర్మన్ చిలుముల చిన్నంరెడ్డి ,కౌడిపల్లి మాజీ సర్పంచ్ చిలుముల వెంకటేశ్వర రెడ్డి ,గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రం దుర్గ గౌడ్, జిల్లా అధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మాటూరి శాఖయ్య, నాయకులు పుండరీకం గౌడ్,శెట్టయ్య ,మోతీలాల్ గౌడ్ ,వెంకట్ గౌడ్ ,జగన్ మల్లేశం పాందు రాములు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధన కు అందరూ ఐక్యం కావాలి



మనువాదం అట్టడుగు వర్గాలను అణిచివేసింది

నాదులాపూర్ లో అంబేద్కర్ విగ్రహావిష్కరణ సందర్భంగా కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు

**అందోలు, సెప్టెంబర్ 26, (ప్రజాజ్యోతి):** అంబేద్కర్ వాదం అంటే అట్టడుగు వర్గాల ఐక్యత, దేశ సమైక్యత, సమగ్రత అని, అంబేద్కర్ అందరివాడుగా ప్రతీ ఒక్కరూ గౌరవిస్తు అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు అన్నారు. సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం నాధులాపూర్ గ్రామంలో శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. గ్రామ అంబేద్కర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించి రాచరిక నియంతృత్వ పరిపాలన నుండి ప్రజాస్వామ్య దేశంగా తీర్చిదిద్దారని చెప్పారు. భారత రాజ్యాంగం ప్రపంచంలో కెల్లా ప్రసిద్ధిగాంచినదని 3000 ఏండ్ల మనుస్మృతి అసమానతల దుష్టత్వాన్ని భారత రాజ్యాంగం ద్వారా ప్రతిఘటించాడని భారత ప్రజలందరూ చట్టం ముందు సమానులేనానిచాటి చెప్పాడని పేర్కొన్నారు. అట్టడుగు వర్గాల యువత అత్యున్నత చదువులు చదవటం ద్వారా ఆయన ఆశయం నెరవేర్చాలని చెప్పారు. ఒక గ్రామంలో పాఠశాల, క్రీడా మైదానం, లైబ్రరీ, విజ్ఞాన కేంద్రాలు వంటివి అభివృద్ధి చేయడం ద్వారా భారత పౌరులందరినీ కులమత దుష్టత్వాల నుండి విముక్తి చేయవచ్చని చెప్పారు. అసమానతలు అంతం చేయడానికి అంబేద్కర్ 'రాష్ట్రాలు మైనారిటీలు' అనే పుస్తకం ద్వారా భూమి జాతీయీకరణ జరగాలని, పరిశ్రమలలో కార్మికులకు యాజమాన్య వాటా ఉండాలని పేర్కొన్న మహనీయుడని చెప్పారు. హిందూ కోడ్ బిల్లును వ్యతిరేకించి మహిళల స్త్రీ పురుష సమానత్వం కోసం కేంద్ర న్యాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేసిన త్యాగధనుడని కొనియాడారు. అంటరానితనం కొనసాగుతుందని నేటి యువతరం కులమతాలకు అతీతంగా కులపిశాచిపై మతోన్మాదంపై ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మాణిక్యం, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పి అశోక్, మాజీ జిల్లా కార్యదర్శి విద్యాసాగర్, జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్, గ్రామ మాజీ సర్పంచులు శ్రీనివాసరెడ్డి, అశోక్ సత్యనారాయణ, మల్లేశం సంజీవ్, జైపాల్, మొగులయ్య, తలారి రవి, మహేందర్, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా

మహాలక్ష్మి అమ్మవారుగా దుర్గామాత...

ఘనంగా సామూహిక కుంకుమార్చన....



పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతిబీ దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం దుర్గాదేవి అమ్మవారు మహాలక్ష్మి అవతారంగా భక్తులకు దర్శనమిచారు. విగ్ర రామా గౌడ్ పీపుల్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ విగ్రం శ్రీనివాస్ గౌడ్ ఏర్పాటుచేసిన అమ్మవారి మండపంలో మహిళలు సామూహిక కుంకుమార్చన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు....

## త్రిబుల్ఆర్లో బలవంత భూసేకరణ వెంటనే ఆపాలి

రేపు సంగారెడ్డి కలెక్టర్ ఆఫీస్ వద్ద జరుగు ధర్నా ను జయప్రదం చేయండి

సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

కేకే భవన్ లో కరపత్రం విడుదల



సంగారెడ్డి , సెప్టెంబర్ 26 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి త్రిబుల్ఆర్లో బలవంత భూసేకరణ వెంటనే ఆపాలనీ రేపు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద జరుగు ధర్నా ను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు రైతులకు కోరారు. నేడు సంగారెడ్డి కేకే భవన్ లో నిర్వాసిత రైతుల కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రిబుల్ ఆర్ ను శాస్త్రీయంగా అలైన్మెంట్ చేయాలనీ ప్రభుత్వంను కోరారు. పెద్దల భూములు కాపాడుటకు త్రిబుల్ ఆర్ అష్ట వంకరులు తిరిగిందన్నారు. భూములు పోతున్నాయని మనోవేదనకు రైతులు గురవుతున్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం రైతులకు నష్టపరిహారం చెల్లించాలనీ, నిర్వాసిత రైతులకు భూమికి భూమి ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. భూములు కోల్పోతున్న రైతు కుటుంబ సభ్యులకు ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. త్రిబుల్ ఆర్ రైతులకు న్యాయం చేయాలని రేపు సంగారెడ్డి కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నా లో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యం. నర్సింలు, జిల్లా కమిటీ సభ్యులు కృష్ణ, నాయకులు కె రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# భూమికోసం ,భుక్తి కోసం పోరాడిన దీర వనిత చాకలి ఐలమ్మ






చంద్రశేఖర్, అదనపు కలెక్టర్

ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు.

**సంగారెడ్డి , సెప్టెంబర్ 26 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** చాకలి ఐలమ్మ 130 వ జయంతిని పురస్కరించుకొని వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలు, ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా భూమికోసం ,భుక్తి కోసం పోరాడిన దీర వనిత చాకలి ఐలమ్మ అని సంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం సంగారెడ్డి కలెక్టరేట్లో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సమీపంలో ని చాకలి ఐలమ్మ విగ్రహానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్యతో కలిసి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన దీర వనిత చాకలి ఐలమ్మ అని , రజాకర్ల ఆకృత్యాలను, ఆగడాలను నిరసిస్తూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం లో ముందు వరుసలో నిలిచిన మహనీయురాలు చాకలి ఐలమ్మ అన్నారు. సమాజంలోని బడుగు బలహీన వర్గాల ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి నిజమైన కృషి పాలనపై పోరాటం చేసిన దీర వనిత గా ఐలమ్మను కొనియాడారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకొని నేటి మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం మహిళా శక్తి లాంటి అనేక కార్యక్రమాలు చేపట్టిందని వాటిని సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమం జిల్లా బిసి సంక్షేమ అధికారి జగదీష్, బీసీ సంఘాలు, రజక సంఘాల నాయకులు, వివిధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 2025-26 ఖరీఫ్ సీజన్ వడ్లు కొనుగోలు అవగాహన శిక్షణ

నిర్దిష్ట రైస్ మిల్లర్ల కే ధాన్యం అందజేయాలి

అదనపు కలెక్టర్ మాధురి.



**సంగారెడ్డి , సెప్టెంబర్ 26 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** నిర్దిష్ట రైస్ మిల్లర్లకు మాత్రమే ధాన్యాన్ని పంపాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి అన్నారు . శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ మరియు సంబంధిత శాఖల ఆధ్వర్యంలో 2025-26 ఖరీఫ్ సీజన్ వడ్లు కొనుగోలు పై ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు అవగాహన, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి పాల్గొన్నారు. ఈ సందర్భముగా అదనపు కలెక్టర్ రెవెన్యూ మాధురి మాట్లాడుతూ , జిల్లా లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు సాంకేతిక పరికరాలు సిద్ధంచేసుకోవాలని అన్నారు . అన్ని కేంద్రాలలో వచ్చే నెల ఐదవ తేదీ లోపు ఏ ఏం సి లనుండి కొనుగోలు కేంద్రాలకు సంబందించిన సాంకేతిక పరికరాలు అన్ని తెచ్చుకోవాలని అన్నారు . కేంద్రాలను లోతట్టు ప్రాంతాల్లో ఏర్పాటు చేయకూడదని అన్నారు. 2025-26 ఖరీఫ్ సీజన్ వడ్ల కొనుగోలు కేంద్రాలద్వారా దొడ్డు ధాన్యం 1,75,000. మెట్రిక్ టన్నులు , సన్న రకం 20,000 , మొత్తంగా 1,95,000 మెట్రిక్ టన్నులు కొనుగోలు లక్ష్యంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు . అటాచ్మెంట్ చేసిన ( నిర్దిష్ట రైస్ మిల్లర్లు ) రైస్ మిల్లర్లకు మాత్రమే కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యాన్ని పంపాలని అన్నారు . డి సి ఎస్ ఓ లు ,డి టి సి ఓ లు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఐ కె పి కేంద్రాలు - 101, కేంద్రాలు - 88, కేంద్రాలు - 26 1, మొత్తం గా 216 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు . దొడ్డు రకం 194 కేంద్రాలు, సన్న రకం 22 కేంద్రాలుఏర్పాటుచేయాలన్నారు . గోనెసంచులను నేరుగా రైతులకు ఇవ్వకూడదని తెలిపారు . ఈ కార్యక్రమంలో డి ఏం సివిల్ సప్లై అంబాదాసు రాజేశ్వర్, డిఏఓ శివప్రసాద్, డిఎంఓ రియాజ్, అదనపు పీడీ డిఆర్డిఏ సూర్యారావు, డి టిసిలు సంబంధిత అధికారులుపాల్గొన్నారు .

## భారీ వర్షాల నేపథ్యంలో బావి ఉపరితలానికి నీరు....

చేతితో అందుకునేలా చేదుడు బావ్ .....



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతిబీ** జిల్లా లో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యం లో అత్యధిక వర్ష పాతం నమోదు అవుతుండడంతో చెరువులు ,కుంటలు, ప్రాజెక్ట్ లు జల సిరి నీ సంతరించుకుని అంతటా నీళ్ళు నయనానందకరంగా కనిపిస్తున్నాయి. ప్రాణాధారమైన నీటికి ప్రస్తుతం కొదవ లేదు.ఎక్కడ చూసిన జల నిధులు పుష్కలంగా కనిపిస్తున్నాయి.. చేదుడు బావులు అంతరిస్తున్న ఈ రోజుల్లో పై ఛాయ చిత్రం లో కనిపిస్తున్న దృశ్యం పెద్ద శంకరం పేట మండలం లోని రామోజీపల్లి గ్రామం లోని విశ్రాంతి హిందీ పండితులు కి. శే. దత్తూరావు ఇంట్లో నేడు చేదుడు బావి లో నీళ్ళు ఇలా చేతికి అందేలా పైకి రావడం భూగర్భ జలాల గణనీయంగా పెరిగినవి అనడానికి ఒక నిదర్శనం.........

## బతుకమ్మ ల కోసం స్థలం చదును




**కొల్చారం (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 26 :** సద్దుల బతుకమ్మ పర్వదినానికి అందంగా అలంకరణ చేసిన బతుకమ్మ లను పెట్టేందుకు రాంపూర్ లో శుక్రవారం స్థలాన్ని డోజర్ల తో చదును చేశారు.గ్రామానికి చెందిన యువకుడు నెల్లి రాజు తన స్వంత డబ్బులు ఖర్చు చేసి గ్రామ అభివృద్ధి కోసం సహకరిస్తున్నారు. ఇంతకు ముందు గ్రామం లో ప్రజలు వ్యాధుల భారిన పడకుండా క్రిములను నిర్మూలించేందుకు వాడ వాడ ల మందులను పిచికారీ చేయించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం తన శాయ శక్తుల కృషి చేస్తానన్నారు. విజయ దశమి నాడు ప్రజలందరి కలయిక కు ఉపయోగపడుతుందని అన్నారు.దిలీప్ తదితరులు ఉన్నారు.

## సీఎంఆర్ఎఫ్ ఎల్ ఓ సి చెక్కును అందించిన ఎమ్మెల్యే . డాక్టర్ పి సంజీవరెడ్డి....



**కల్హే ర్. 26.సెప్టెంబర్. ప్రజా జ్యోతి..** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం మండల కేంద్రమైన కల్హే ర్.గ్రామానికి చెందిన. కట్కే అరుణ వైఫ్ ఆఫ్ గంగారాం వెన్నుపూస సమస్య గురించి వైద్య ఖర్చుల నిమిత్తం 1,50,000 చెక్కును డాక్టర్ పి సంజీవరెడ్డి తమ కార్యాలయంలో బాధితులు కి అందించారు అత్యవసర సమయాలలో ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండడానికి మా ప్రభుత్వం ముందుంటుంది ప్రభుత్వ అందించే అన్ని రకముల సదుపాయాలను ప్రజలు ఉపయోగించుకోవాలని డాక్టర్ పి సంజీవరెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో. కాంగ్రెస్ యువ నాయకుడు మల్లొడ్డి తుకారాం. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కాంగ్రెస్ కార్యకర్త ముదియాలకు వీర్ శెట్టి. మైనారిటీ విభాగం యువ నాయకుడు జమీల్ బేగ్ మరియు ఇతర పార్టీ ప్రముఖులు కార్యకర్తలు ఉన్నారు

# స్థానిక ఎన్నికల్లో భాజపా సత్తా చాటాలి



మెదక్ పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావు



నర్సాపూర్(ప్రజాజ్యోతి) రాబోయే స్థానిక ఎన్నికల్లో భాజపా అభ్యర్థులు సత్తా చాటాలని మెదక్ పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావు ఆ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం నర్సాపూర్ పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన భాజపా కార్యాలయం ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యి ప్రారంభించారు. మొదట పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 130 జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ.. స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికల్లో భాజపా అభ్యర్థులు బరిలో ఉండి అధిక సీట్లు గెలవాలని, అందుకోసం ఇప్పటినుండి అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. కరోనా కష్టకాలంలో 365 రోజులలో ఒక్కరోజు సెలవు తీసుకోకుండా 24 గంటలు అవిశ్రాంతిగా ప్రజల మేలు కోసం పరితపించిన గొప్ప నాయకుడు భారత ప్రధాని నరేంద్ర మోడీ అని ఆయన గొప్పతనాన్ని చాటారు. ప్రతి భాజపా కార్యకర్త 24 గంటల్లో ఒక్క గంట చొప్పున సమిష్టిగా శ్రమించి పార్టీ కోసం పని చేసినట్లయితే రాబోయే ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి పీఠాన్ని భాజపా కైవసం చేసుకోవడం ఖాయమని దీమావ్యక్తం చేశారు. గండిమైసమ్మ నుండి మెదక్ వరకు నాలుగు వరుసల రోడ్డుకు నిధులు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల నుండి నర్సాపూర్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించడం జరుగుతుందన్నారు. అటవీ ప్రాంతంలో మలుపులు, చెట్లు నరకడం వంటివి ఉండదన్నారు. ఎలివేటెడ్ కారిడార్ కోసమే తాను ప్రయత్నం చేస్తున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో మెదక్ జిల్లా భాజపాధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్, రాష్ట్ర ఓబిసి ఉపాధ్యక్షులు రమేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ సంఘసాని సురేష్, యాదగిరి, బుచ్చేసి యాదవ్, రమేష్ గౌడ్, ప్రేమ్ కుమార్, గుండం శంకర్, బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలలోనే మౌలిక సదుపాయాలు




- తల్లిదండ్రులు విద్యార్థులను ప్రభుత్వ కళాశాలలోని చేర్పించాలి
- ప్రయివేటుకు ధీటుగా ప్రభుత్వ కళాశాలలు
- డిఐఈఓ రవీందర్ రెడ్డి




దుబ్బాక ప్రతినిధి సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి) ప్రైవేట్ కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల బలోపేతం చేస్తున్నామని సిద్దిపేట డీఐఈవో రవీందర్ రెడ్డి అన్నారు. దుబ్బాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన విద్యార్థుల తల్లి దండ్రులు - ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఇంటర్మీడియట్ కమిషనర్ కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు శుక్రవారం నాడు రాష్ట్ర వ్యాప్తంగా మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ లో భాగంగా ఈ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డీఐఈవో రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.... విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం విద్యాబుద్ధులు నేర్పిస్తోందని అన్నారు. విద్యార్థులను ప్రభుత్వ కళాశాలల లోనే చదువులు కొనసాగించేలా చూడాలని అన్నారు. చదువులకు ఎలాంటి ఆటంకాలు ఉండొద్దని, రాష్ట్ర ప్రభుత్వం కళాశాలలకు నిధులు మంజూరు చేసి వాటితో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారన్నారు విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన కోరారు అలాగే తమ పిల్లలు కాలేజీకి వెళ్తున్నారా ? లేదా ? వారి చదువు ఎలా ఉందనే విషయాలను విద్యార్థుల తల్లిదండ్రులు అధ్యాపకులను తరచూ అడిగి తెలుసుకోవాలన్నారు. విద్యార్థి పై తల్లిదండ్రులు ఇటు అధ్యాపకులు శ్రద్ధ పెట్టకపోతే వారు చెడు మార్గంలో పయనించి, మాదక ద్రవ్యాలకు చెడు వ్యసనాలకు బానిస అయ్యే ప్రమాదం ఉందన్నారు కాబట్టి తల్లిదండ్రులు కూడా వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు విద్యార్థుల ఇంటర్మీడియట్ దశ కౌమార దశ అని దీంతో పిల్లలు చెడు వైపు తొందరగా ఆకర్షితులవుతారు అన్నారు అందుకే రాష్ట్ర విద్యాధికారి ఆదేశాల మేరకు మెగా పేరెంట్స్ డే నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం దుబ్బాక ప్రభుత్వ కళాశాలలో ఒకేషనల్ గ్రూప్ లో ఎలక్ట్రికల్ టెక్నీషియన్ గ్రూపు చదివి, విద్యుత్ శాఖ లైన్మెన్ గా ఉద్యోగం సాధించిన బానోతు రవి నాయక్, ఆఫీస్ అసిస్టెంట్ షిప్ గ్రూపు విద్య ను అభ్యసించి దుబ్బాకలో మీ-సేవ కేంద్రం నడిపిస్తూ తన స్వశక్తితో బతుకుతున్న ప్రశాంత్ ను డిఐఈఓ రవీందర్ రెడ్డి శాలువా కప్పి, సన్మానించారు వీరిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ అధ్యాపకులు విజయేందర్ రెడ్డి, ఇంగు శివకుమార్, తిరుపతి రెడ్డి, రవీందర్ రెడ్డి, రాజు, వీరయ్య, స్వర్ణ కుమారి, సంతోష, శైలజ, స్వప్న తదితర అధ్యాపకులు విద్యార్థులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు

## వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు



సంగారెడ్డి , సెప్టెంబర్ 26 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :- శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు అంబరాన్ని అంటాయి. ఈ కార్యక్రమం తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాల సౌందర్యాన్ని ప్రతిబింబిస్తూ రూపొందించబడింది. రంగు రంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను ఒక చోటకు చేర్చి, గౌరీ మాతను స్తుతిస్తూ మహిళలు లయబద్ధంగా చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ మహిళలు ఆలపించిన గేయాల బతుకమ్మ ప్రాశస్త్యాన్ని చాటి చెప్పాయి. వైద్య ఆరోగ్యశాఖ మహిళా ఉద్యోగులు,పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ వేడుకకు వన్నెలద్దారు. కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఎంతో ఉత్సాహంగా ఆడిపాడారు. ఈ వేడుకలో పాల్గొన్న మహిళా ఉద్యోగులు కలెక్టరేట్లో కొత్త శోభను తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారంతా ఉత్సాహంగా, ఆనందంగా పండుగను జరుపుకున్నారు.

## నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటు



చిన్నకోడూరు సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి): బతుకమ్మ పండుగ నిర్వహణకోసం రాష్ట్ర ప్రభుత్వం నయా పైసా కేటాయించకపోవడం సిగ్గుచేటని భారస పార్టీ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కురమాణిక్య రెడ్డి అన్నారు. నేడు మాచాపూర్ లో జరగబోయే సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు సతీమణి శ్రీనిత హాజరు కానున్నారు. ఈ సందర్భంగా వారు స్థల పరిశీలన చేసిన అనంతరం మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ ఆడపడుచులకు చీరలు పంపిణీ చేశారని, పండగ పూట మహిళలు ఇబ్బందులు పడకుండా ప్రతి గ్రామంలో చెరువు కట్టలపై విద్యుత్ దీపాల అలంకరణకు నిధులు మంజూరు చేశారన్నారు. రెండు సంవత్సరాలు కావస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం సర్పంచ్ ఎలక్షన్లను నిర్వహించకపోవడంతో గ్రామాలలో అభివృద్ధి కుంటుపడిందని తద్వారా పారిశుద్ధ్యం లోపించిందన్నారు. గ్రామపంచాయతీలలో నిధులు లేకపోవడంతో వీధి దీపాలను పంచాయతీ కార్యదర్శిలు సొంత ఖర్చులతో ఏర్పాటు చేస్తున్నారన్నారు. గ్రామాల కోసం తమ జీతం డబ్బులను పంచాయతీ సెక్రటరీలు వినియోగిస్తున్నారని దీంతో ఆర్థిక భారం మోయలేక కార్యదర్శిలు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఏలేటి రాజిరెడ్డి, గాజులబాబు, పార్టీ సీనియర్ నాయకులు తీపి రెడ్డి వెంకటరెడ్డి, ఏలేటి వెంకటరెడ్డి,సుంచు ఎల్లయ్య, యాట యాదయ్య, జంగిటి శ్రీనివాస్ తదితరులున్నారు.

# వీర వనిత చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగిద్దాం

- భూ పోరాట వీర వనిత ఐలమ్మ
- మున్సిపల్ కార్యాలయంలో ఐలమ్మ జయంతి వేడుకలు
- మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్



**దుబ్బాక , సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):** భూ పోరాట వీరవనిత, భూ విముక్తి కొరకు నాటి తెలంగాణ సాయుధ పోరాట చేసిన చిట్యాల (చాకలి) ఐలమ్మ, బహుజన ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందని దుబ్బాక మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్ అన్నారు. శుక్రవారం రోజున మున్సిపల్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ 130 వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు, ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన తెగువ, పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని చాటి చెప్పాయన్నారు. తెలంగాణ మట్టిలోనే పోరాటతత్వముందని చెప్పడానికి ఐలమ్మ జీవితమే నిదర్శనంగా నిలిచిందన్నారు. హక్కులకోసం ఐలమ్మ చేసిన ఆత్మగౌరవ పోరాట స్ఫూర్తి తో తెలంగాణ ప్రజల హక్కుల సాధన కోసం పోరాడిన గొప్ప వీరవనిత అన్నారు. ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తూ సబ్బండ వర్గాల త్యాగాలను ప్రజలు స్మరించుకునేలా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, అకౌంటెంట్ అనిల్ రెడ్డి, సిబ్బంది దిలీప్ , రాజశేఖర్ , కర్ణాకర్ , జ్యోతి , రాజు తదితరులు ఉన్నారు.

# పండగలకు ఊరు ఊరెళ్తున్నారా..తస్మాత్ జాగ్రత్త

...... తొగుట ఎస్సై రవీకాంత్ రావు
పండగ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తత తో ఉండాలి




**తొగుట సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):** బతుకమ్మ,దసరా పండగ సెలవులతో అనేక కుటుంబాలు సొంతూరి బాట పడుతుంటాయని, ఇలాంటి తరుణంలో ఇళ్లలో చోరీలు జరిగే అవకాశం ఉంటుందని, అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు పాటించాలని తొగుట ఎస్సై రవికాంత్ రావు సూచించారు. బతుకమ్మ, దసరా ఇప్పటికే పాఠశాలలకు కళాశాలలకు పండగ సెలవులు మొదలయ్యాయని, సెలవుల సందర్భంగా ఆయా కుటుంబాలు సొంతూర్లకు వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. 10 రోజులపాటు సెలవులు ఉండగా ఇలాంటి పరిస్థితుల్లో తాళం వేసి ఉండే ఇళ్లలో చోరీలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని, ఈ సందర్భంగా గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తలపై అవగాహన కల్పించేలా ప్రజలను సమాయత్తం చేస్తున్నట్లు తొగుట ఎస్సై రవికాంత్ రావు తెలిపారు. ప్రజలు ఊరికి వెళ్తున్నప్పుడు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాడం ద్వారా ఆయా ప్రాంతాల్లో గస్తీ పెంచుతామని, బంగారు నగలు, నగ దును ఇంట్లో పెట్టి వెళ్లొద్దు, వాటిని బ్యాంకు లాకర్లో, నమ్మకం ఉన్నవారి వద్ద ఉంచాలని, లేనిపక్షంలో వారి వెంట తీసుకెళ్లాలని, ఇంటి ప్రధాన ద్వారం తాళం కనిపించకుండా డోర్ కర్టెన్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి ఇంటికి సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్, సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం, సీసీ కెమెరాలు అమర్చు కోవాలని సూచించారు. అల్మారా, బీరువా తాళాలను పాదరక్షల స్టాండ్, పరుపులు, దిండ్లకింద కాకుండా రహస్య ప్రదేశంలో ఉంచాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

అడిషనల్ కలెక్టర్ గరీమ అగ్రవాల్




**కొండపాక: సెప్టెంబర్ 26 ...ప్రజా జ్యోతి...** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమ అగ్రవాల్ అన్నారు. కుకునూర్ పల్లి మండలకేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అటెండెన్స్ రిజిస్టర్ లీవ్ లెటర్లు, ఓ పి రిజిస్టర్, ఫార్మసీ రిజిస్టర్ వెరిఫై చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో ఎక్కువగా ఈగలు, దోమల ఉత్పత్తి పెరగడం వల్ల డెంగీ, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధులు వ్యాప్తి చెందుతాయని తెలిపారు. ప్రజలు నిర్లక్ష్యం, అవగాహన లోపం వల్ల ఎక్కువ మంది వ్యాధుల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారని వివరించారు. ఇలాంటి వ్యాధుల నియంత్రణ మన చేతుల్లోనే ఉందన్నారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. ప్రతి గ్రామంలో జ్వరం సర్వే నిర్వహించాలి అని , ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమం నిర్వహించాలి అని సూచించారు. ఈ కార్యక్రమం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యఅధికారి పర్వీన్ తదితరులు ఉన్నారు

## సిర్గాపూర్ లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి



**సిర్గాపూర్ సెప్టెంబర్ 26(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో శుక్రవారం నాడు ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంజీవ్ పాటిల్ ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూమికోసం భుక్తి కోసం ఐలమ్మ పోరాటం చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో చాకలి అంజయ్య, రాజా గౌడ్, దశరథ్ రావ్, తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తికి ప్రతీక



**సిద్ధిపేట , సెప్టెంబర్ 26, (ప్రజాజ్యోతి) :**భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తికి ప్రతీక అని జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు. జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కె. హైమావతి హాజరై, జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆమె వీరత్వం ప్రపంచానికి తెలంగాణ ఆత్మవిశ్వాసాన్ని పరిచయం చేసింది. ఈ జయంతి సందర్భంగా ఆమెకు మన ఘన నివాళు లు అర్పిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి సయ్యద్ రఫీ, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ త్యాగాలు ఎనలేనివి



**సిద్ధిపేట , సెప్టెంబర్ 26, (ప్రజాజ్యోతి) :**మహిళలు, వెనకబడిన వర్గాల వారు సమాన హక్కులు పొందడంలో చాకలి ఐలమ్మ త్యాగాలు ముద్రవేశాయని జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు . వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రం లోని వేములవాడ కమాన్ సిరిసిల్ల రోడ్ లో ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి ఆమె పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆమె పోరాటం మనలో ప్రతి ఒక్కరిలో ధైర్యం, ఆత్మవిశ్వాసం నింపిందన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట మున్సిపల్ చైర్పర్సన్ మంజుల రాజనర్స్, కౌన్సిలర్లు, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి సయ్యద్ రఫీ, రజక కుల సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జీవో 190 ని సవరించాలి

**చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**

**జెఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి ఐలయ్య**

**సిద్దిపేట అర్బన్ సెప్టెంబర్26 (ప్రజాజ్యోతి )** 190 జీవో సవరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 27 న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జీవో 317 బాధిత ఉద్యోగ ఉపాధ్యాయ జెఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. ఐలయ్య కోరారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లా విభజన అనంతరం 317 అమలులో కొన్ని అన్యాయాలు జరిగాయని అన్నారు. జీవో 317లో భాగంగా మెదక్ జిల్లా మూడు జిల్లాలుగా విభజించారని ఈ విభజన సమయంలో సీనియర్ ఉపాధ్యాయులు ఉమ్మడి మెదక్ జిల్లాలో పని చేస్తున్నారన్నారు. సీనియరిటి ఆధారంగా పోస్టింగ్ ఇవ్వడం వల్ల తన సొంత జిల్లా సిద్దిపేట రానందున మెదక్ జిల్లాలో రిటైన్ కాబడినారని తెలిపారు. ఉద్యోగ రిత్యా సిద్దిపేట జిల్లాలో పని చేయాలని, ఫస్ట్ ఆప్షన్ సిద్దిపేట మెదక్ కు రిటైన్ చేసినారనీ తెలిపారు.జీవో 190 ప్రకారం డిపార్ట్మెంటల్ రీ–ఆప్షన్లకు అవకాశం కల్పించడం జరిగిందని ప్రభుత్వం తెలిపినా, వర్క్ ప్లేస్ మారిన వారికీ "షిఫ్టెడ్" లేదా "ట్రాన్స్ఫర్డ్"గా గుర్తించి అవకాశాలు కల్పించడం బాధాకరమని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల




దృష్ట్యా జీవో 190ని సవరించి, మొదటి ఆప్షన్ పెట్టుకొని రాని వారందరికి కూడా సీనియర్లకు 190 జీ. ఓ. లో అవకాశాన్ని కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని సెప్టెంబర్ 18 న మంత్రి శ్రీధర్ బాబు ను కలిసి విన్ననించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో సంపత్,అశోక్, బాలరాజు, మల్లేశం, స్వప్న, మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# దుద్దెడలో చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ

**వివిధ గ్రామాలలో ఐలమ్మ జయంతి వేడుకలు**

**కొండపాక సెప్టెంబర్ 26 ...ప్రజా జ్యోతి** ...దుద్దెడ గ్రామంలో చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా విగ్రహాన్ని మాజీ ఎంపీపీ ర్యాగల్ల సుగుణ దుర్గయ్య ఆవిష్కరించారు. భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా పోరాడిన తొలి వీరవనిత చిట్యాల ఐలమ్మ అందరికీ ఆదర్శమని నాయకులు అన్నారు. మండల కేంద్రమైన కుకునూరు పెల్లిలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ భూస్వాముల అరాచకాలను బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన తీర వనిత అని కొనియాడారుద.లి బందారంలోలిలిలి కొండపాక మండల పరిధిలోని బందారం గ్రామంలో సాకలి ఐలమ్మ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు కార్యక్రమంలో గ్రామానికి చెందిన కాంగ్రెస్



టిఆర్ఎస్ బిజెపి నాయకులతోపాటు రజక సంఘం నాయకులు మాజీ సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, బీజేపీ, బిఆర్ఎస్ నాయకులు, రజక సంఘం ప్రతినిధులు, గ్రామ పెద్దలు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టు ప్రవేశం నిషేధం

**– ఏసిపి నర్సిములు**

**మర్కూక్ సెప్టెంబర్ 26(ప్రజాజ్యోతి )** కొండపోచమ్మ సాగర్‌లో నీటి మట్టం అధికంగా ఉండటంతో, ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా ప్రాజెక్టు ప్రాంగణంలోకి ఎవరు కూడా ప్రవేశించరాదని గజ్వేల్ ఏసీపీ నర్సింహులు, ములుగు ఎస్ఐ విజయ్ కుమార్ ప్రకటించారు. వారు శుక్రవారం ప్రాజెక్టు వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. డ్యామ్ ప్రాంగణంలోకి ప్రవేశం, నీటిలోకి దిగడం, చేపల వేట చేయడం పూర్తిగా నిషేధించబడినట్లు స్పష్టం చేశారు. భద్రతా చర్యల భాగంగా హెచ్చరిక బోర్డులు, ఫ్లెక్సీలు, స్టాపర్లు ఏర్పాటు చేయడంతో పాటు పోలీసు బందోబస్తు, పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. ఏసీపీ నర్సింహులు తల్లిదండ్రులను




హెచ్చరిస్తూ.. పిల్లలను ఒంటరిగా లేదా స్నేహితులతో కలిసి ఈతకు పంపవద్దని సూచించారు. పండుగలు, సెలవు దినాల్లో మరింత కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడతామని చెప్పారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## స్థానిక ఎన్నికలు పారిదర్శకంగా నిర్వహించారు



**నంగునూరు సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి** స్థానిక సంస్థలు ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల అధికారి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో వేణుగోపాల్ అన్నారు శుక్రవారం నాడు స్థానిక సంస్థల ఎన్నికల భాగంగా మండల కేంద్రమైన నంగునూరులోని రైతు వేదికలో ఎన్నికల అధికారులకు శిక్షణ ఇచ్చారు ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకంగా మారుతుందని కాబట్టి ఎన్నికల అధికారులు జాగ్రత్తగా ఎన్నికల నిర్వహణకు పరిచర్యలు తీసుకోవాలన్నారు ఈ సందర్భంగా ఎంఈఓ దేశి రెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ ఓట్ల లెక్కింపు ఉపసర్పంచ్ ఎన్నికను ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని తెలిపారు వార్డు సభ్యులు ఎన్నిక కోసం తెలుపు రంగు సర్పంచ్ ఎన్నిక కోసం గులాబీ రంగు బ్యాలెట్ పేపర్ ఎంపీటీసీ ఎన్నికకు గులాబీ రంగు జెడ్పిటిసి ఎన్నికకు తెలుపు రంగు బ్యాలెట్ పేపర్ ఉంటుంది అని తెలిపారు పిఓలకు రాంగోపాల్ రెడ్డి బాలరాజు ఎన్నికల నిర్వహణపై శిక్షణ ఇవ్వడం జరిగింది.

## ఊరెళ్తున్నారా జాగ్రత్త!




**కొండపాక సెప్టెంబర్ 26 ..ప్రజా జ్యోతి...** బతుకమ్మ, దసరా పండగల సందర్భంగా పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతో అనేక కుటుంబాలు సొంతూర్ల బాట పడుతున్నాయి. ఇలాంటి సమయంలో ఇంట్లో తాళాలు వేసి వెళ్లిపోతే దొంగతనాల అవకాశం ఎక్కువగా ఉంటుందని కుకునూర్‌పల్లి ఎస్సై పి. శ్రీనివాస్ హెచ్చరించారు. గతంలో కూడా పండగల సమయంలో పలు ఇళ్లలో చోరీలు జరిగిన విషయాన్ని గుర్తుచేస్తూ, ఈసారి ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు పోలీసుల సూచనలు: ఊరికి వెళ్ళేముందు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి. బంగారం, నగదు ఇంట్లో వదిలిపెట్టకుండా లాకర్‌లో లేదా నమ్మకమైనవారి దగ్గర ఉంచుకోవాలి. తలుపులపై బయట కనిపించే తాళాలు కాకుండా కర్టన్ వంటి భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలి. సీసీ కెమెరాలు, సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్ వంటి సదుపాయాలు అమర్చుకోవాలి. పొరుగు వారిని అప్రమత్తం చేయాలి, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ప్రజలు జాగ్రత్తలు పాటిస్తే చోరీలు చాలా వరకు తగ్గుతాయి. పండగలు సంతోషంగా జరుపుకోవాలంటే ముందు ఇంటి భద్రత కచ్చితంగా చూసుకోవాలి" అని ఎస్సై తెలిపారు.

# చాకలి ఐలమ్మ పోరాట పటిమ యువతకు ఆదర్శం

దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి

తొగుట మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ చేసిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి

చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలి





**తొగుట సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):** చాకలి ఐలమ్మ పోరాట పటిమ యువతకు ఆదర్శం అని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా తొగుట మండలం కేంద్రంలో శుక్రవారం దుబ్బాక నియోజకవర్గ ఆత్మా కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి తో కలిసి ఐలమ్మ విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పోరాట పటిమ నేటి తరాలకు స్ఫూర్తి దాయకమని, చాకలి ఐలమ్మ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తినీ ప్రపంచానికి చాటి చెప్పారని కొనియాడారు. మనం అందరం కూడా ఆమె పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నేడు ప్రజా పాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల కరెంట్, ఇందిరమ్మ ఇండ్లు, వంటి మరెన్నో ప్రజోపయోకరమైన కార్యక్రమాలు చేస్తూ మహిళాలోకానికి ఒక్క పెద్దన్నలా అండగా ఉంటున్నారన్నారు. సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ తొగుట మండల పరిధిలోని 11 మంది లబ్ధిదారులకు 3 లక్షల రెండు వేల అయిదు వందల రూపాయల విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు ఒక అండగా ఉపయోగపడుతుందన్నారు. గాయపడిన మహిళకు పరామర్శ గత రెండు రోజుల క్రితం గజ్వేల్ లో ప్రమాదావశత్తు సాట్ సర్క్యూట్ తో తీవ్రంగా గాయపడిన తొగుట గ్రామానికి చెందిన మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు చింత లక్ష్మి ని శుక్రవారం హైదరాబాద్ లోగల లోటస్ హాస్పిటల్ లో చెరుకు శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి, లక్ష్మీ కుటుంబ సభ్యులను ఓదార్చి మనో ధైర్యం కల్పించారు. లక్ష్మీకి తాము అండగా వుంటామని, ధైర్యం గా ఉండాలని, త్వరగా కోలుకొని పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్), మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దేవుని పోచయ్య, తాజా మాజీ సర్పంచులు పాగాల కొండల్ రెడ్డి, ఎల్లారెడ్డిపేట సర్పంచు గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు యేన్నం భూపాల్ రెడ్డి, బూస నిరంజన్ రెడ్డి, రేపాక తిరుపతి, కాన్గల్ కొండల్ రెడ్డి, రామస్వామి, భరత్ తేజ, బాలమల్లు, భాస్కర్ రెడ్డి నరసవ్వ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ నవయువ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు




**బెజ్జంకి సెప్టెంబర్ 26(ప్రజాజ్యోతి):** మండలంలోని గుగ్గిళ్ల గ్రామంలో కోతి బొమ్మ వద్ద అంబేద్కర్ నవయువ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పబడిన దుర్గామాతకు ఘనంగా పూజలు కొనసాగుతున్నాయి. ఐదవ రోజు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఉదయం అమ్మవారు "శ్రీ మహాలక్ష్మి అవతారం"లో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ప్రతి రోజు ఉదయం, సాయంత్రం యూత్ సభ్యులు, భక్తులు, దంపతులతో పూజ కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాలలో భాగంగా అర్చకులు విజయ్ అయ్యవారు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత మహిళలు అమ్మవారికి వివిధ రకాల నైవేద్యాలతో, పసుపు, కుంకుమ, గంధం, గాజులతో, ఒడిబియ్యం పోసి, పూజలు నిర్వహించారని తెలిపారు. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, భవాని భక్తులు, మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సేవాదళ్ అధ్యక్షుడిగా కరుణాకర్



**చిన్నకోడూరు సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నియోజకవర్గ బ్లాక్ బి అధ్యక్షుడిగా చిన్నకోడూరుకు చెందిన కోనేటి కర్ణాకర్ నియామకమయ్యారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ నియామక పత్రాన్ని కరుణాకర్ కు అందజేశారు. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పార్టీ పరంగా మరింత బాధ్యత అప్పగించిన అధినాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గడపగడపన వివరిస్తామని తెలిపారు. కాంగ్రెస్ అంటేనే ప్రజాభివృద్ధి అని ఎవరిని జిమ్మిక్కులు చేసినా ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మంద పాండు, జిల్లా సోషల్ మీడియా సేవాదళ్ కోఆర్డినేటర్ ప్రశాంత్, పార్టీ నాయకులు బంక చిరంజీవి, బత్తిని గణేష్ తదితరులున్నారు.

## దుర్గ అమ్మవారికి ప్రత్యేక పూజలు



**నంగునూర్ సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి** దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలో పాలమాకుల గట్ల మల్యాల మగ్గంపూర్ కొండం రాజు పల్లి గ్రామాలతోపాటు పలు గ్రామాలలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గా అమ్మవారిని యూత్ గ్రామస్తులు ఆధ్వర్యంలో నెలకొల్పారు శుక్రవారం నాడు దుర్గామాత అమ్మవారు మహాలక్ష్మిగా దర్శనం ఇవ్వడం జరిగింది దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పాలమాకుల వెంకటేశ్వర స్వామి ఆలయంలో నెలకొల్పిన దుర్గామాత అమ్మవారి దగ్గర ప్రత్యేక దీపాలంకరణ సామూహిక కుంకుమార్చన చేశారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు భక్తులు తీర్థ ప్రసాదాలు అందజేయడం జరిగింది.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

-మేకల కనకయ్య ముదిరాజ్



**మర్కూక్ సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి )**సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన ఉప్పరి గంగవ్వ అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మర్కుక్ మండల్ బి ఆర్ ఎస్ బి సి సెల్ అధ్యక్షుడు మేకల కనకయ్య ముదిరాజ్ శుక్రవారం రోజు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. వారితోపాటు మేకల డేవిడ్, ఉప్పరి యాదగిరి, ఉప్పరి కరుణాకర్, ఉప్పరి ఉపేంద్ర, నారని ఎల్లం, కృష్ణ, తదితరులు ఉన్నారు.

## రేణుక ఎల్లమ్మతల్లి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు



**కొండపాక: చెప్తే మరి 26 ...ప్రజా జ్యోతి ...కుకునూరుపల్లి** మండల కేంద్రంలో ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మతల్లి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఆరంభం నుండి ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం నాడు అమ్మవారు మహాలక్ష్మి దేవి అలంకారంలో భక్తులకందరికీ దర్శనమిచ్చారు. ఉదయం నుంచి ఆలయ ప్రాంగణం భక్తజనంతో కిటకిటలాడింది. పూజారులు ప్రత్యేక పంచామృతం, ఫలరసాభిషేకం, వివిధ రకాల పుష్పాలతో అమ్మవారికి అభిషేకాలు నిర్వహించగా, ఆలయ వాతావరణం గోపుర నాదాలతో మార్మోగింది. మహిళలు సామూహికంగా కుంకుమార్చన చేసి అమ్మవారిని ఆరాధించారు. భక్తుల కోరికలు తీర్చే తల్లిగా విశ్వసించే ఎల్లమ్మతల్లి దర్శనం కోసం చుట్టుపక్కల గ్రామాలనుండి భక్తులు పెద్దఎత్తున తరలి వచ్చారు. దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ప్రసాద వితరణ నిర్వహించగా, భక్తులందరికీ కూడా ఏర్పాటు చేశారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు, హరతీ కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. శరన్నవరాత్రుల ప్రత్యేక అలంకారాల్లో అమ్మవారిని దర్శించుకోవాలని భక్తులు ఆశాభావంతో పాల్గొంటున్నారు.

# ఎన్నికల నిర్వహణ పై శిక్షణ కార్యక్రమం

ఎంపీడీవో గఫూర్ కాద్రి.

**దౌల్తాబాద్, సెప్టెంబర్ 26:** ప్రజా జ్యోతి గ్రామపంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ 2025 సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా ప్రిసైడింగ్ అధికారులకు దొమ్మాట రైతు వేదికలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో గఫూర్ కాద్రి . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఎన్నికల ప్రక్రియలో తీసుకోవలసిన జాగ్రత్తలు,పోలింగ్ కేంద్రాల్లో అనుసరించవలసిన నిబంధనలు, ఓటింగ్ యంత్రాల వినియోగం, పోలింగ్ రోజు తీసుకోవలసిన చర్యలపై అధికారులకు వివరణాత్మకంగా తెలియజేశారు. ఎన్నికలు న్యాయసమ్మతంగా, శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రతి ప్రిసైడింగ్ అధికారి తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాల్సిన అవసరం ఉందని అధికారులు



సూచించారు. శిక్షణా కార్యక్రమంలో దౌల్తాబాద్ ఎంపీడీవో సయ్యద్ గఫూర్ ఖాద్రి,రాయపోల్ ఎంపీడీవో జమ్లానాయక్,దౌల్తాబాద్ మండల విద్యాధికారి గజ్జల కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# సాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**దౌల్తాబాద్,సెప్టెంబర్ 26:** ప్రజా జ్యోతి తెలంగాణా రైతాంగ పోరాట వీరనారి, దళిత బహుజన ఉద్యమాలకు పునాది వేసిన సాకలి ఐలమ్మ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో స్థానిక రజక సంఘాల ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐలమ్మ నిర్భయ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. పీడిత, అణగారిన వర్గాల కోసం ఆమె చేసిన త్యాగాలు చిరస్మరణీయమని,ఆత్మగౌరవ పోరాటానికి



ఆమె ఒక ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు.

# ఘనంగా కొనసాగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు






- అమ్మవారి సేవలో పాల్గొన్న మహిళలు
- ఐదవ రోజు సువాసిని మాతగా దర్శనమిచ్చిన అమ్మవారు
- కత్తి కార్తీక గౌడ్ నివాసంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు

**దుబ్బాక సెప్టెంబర్ 26( ప్రజా జ్యోతి)** దుబ్బాక పట్టణ వ్యాప్తంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో ఐదవ రోజు భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం రోజున బిఆర్ఎస్ రాష్ట్ర మహిళా నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ నివాసంలో ఏర్పాటు చేసిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఉదయం అమ్మవారికి సామూహిక కుంకుమార్చన, లలిత సహస్రనామ పారాయణం , సువాసిని పూజ, మరియు కుమారి పూజ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కత్తి కార్తీక గౌడ్ మాట్లాడుతూ.... ప్రతి ఏటా తన సగృహంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా నేడు మహిళలు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. అనంతరం పూజా కార్యక్రమంలో పాల్గొన్న ముత్తైదులకు సత్కారంగా తాంబూలాలు అందజేశారు. మహిళల ఆధారాలకు అంకితం గా నిర్వహించిన ఈ పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో సాంస్కృతి సాంప్రదాయాల మధ్య జరగడం సంతోషకరంగా ఉందన్నారు. ఐదవ రోజు అమ్మవారు భక్తులకు సువాసిని మాతగా దర్శన ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు .

మహాలక్ష్మి అలంకారంలో దుర్గామాత భక్తులకు దర్శనం.




**దౌల్తాబాద్లో సెప్టెంబర్ 26:** ప్రజా జ్యోతి ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఐదవ రోజు దుర్గామాత శ్రీ మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. విశిష్టమైన అలంకారంలో మహాలక్ష్మి రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారిని భక్తులు నామస్మరణ చేస్తూ ఘనంగా పూజించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమాలు, కీర్తనలతో ఆలయం అంతటా భక్తి వాతావరణం నెలకొంది. మహిళలు కోలాటాలు ఆడి, పసుపు కుంకుమలు సమర్పించి, సంపదల అధిష్ఠాత్రి అయిన మహాలక్ష్మిని కరుణాకటాక్షాలు కురిపించాలని ప్రార్థించారు. ఐదవ రోజు ఉమ్మడి నర్సింహారెడ్డి ప్రేమలత, గొల్ల టింకు పుష్ప, దంపతులు దుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు శ్రీ మహాలక్ష్మి కటాక్షం కలిగిన ఐశ్వర్యం, ఆనందం, కలిగి ఉండాలని , వేద పండితులు వెంకటేశం ఆశీర్వచనాలు అందజేసి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## వరద నీరుతో పంటకు తీవ్ర నష్టం

పంట నష్టపోకుండా న్యాయం చేయాలి

సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కు వినతి పత్రం అందజేత




**నంగునూరు సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి** వర్షపు నీరుతో తాటికుంట చెరువు నుండి తమ పొలంలోకి వరద నీరు చేరడంతో పంటకు తీవ్ర నష్టం ఏర్పడుతుందని సమస్యలను తీర్చే విధంగా కృషి చేయాలని చేరాల సురేష్ శుక్రవారం జిల్లా కలెక్టర్ హైమావతికి వినతి పత్రం అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంగునూరు మండలం రాంపూర్ గ్రామంలో తన వ్యవసాయ భూమి ఖాతా నెంబర్ 60401 లో 8.01 గల వ్యవసాయ భూమి ఉందని తన భూమికి సరిహద్దున అనుకొని పట్టా భూమిలో దాటికుంట చెరువు కట్ట కలదు అన్నారు. ఆ చెరువు గట్టనీరు మత్తడి వైపు ప్రవహించకుండా అడ్డుగాక కట్టి నీరును తన వ్యవసాయ భూమిలోకి ఇరిగేషన్ అధికారులు మళ్లించారని అన్నారు. ఇదే విషయం సంబంధించి 2025 జూలై 30వ తేదీన ప్రజావాణిలో ఆర్జీ పెట్టుకున్నట్లు తెలిపారు. అప్పటినుండి ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోగా మరల గత రెండు రోజుల క్రితం కురుస్తున్న వర్షాల కారణంగా తాటికొండ చెరువు నుండి ప్రవహిస్తున్న నీటిని తన వ్యవసాయ భూమిలోకి ఇరిగేషన్ ఏ ఈ రాజు ఆదేశాలతో మళ్లించినట్లు తెలిపారు. దీంతో తన వ్యవసాయం నష్టం వాటిలిందని తనకు న్యాయం చేయాలని కలెక్టర్ ను వినతి పత్రం ద్వారా కోరినట్లు తెలిపారు.

# ఆదిపరాశక్తి...శ్రీ మహాలక్ష్మి అవతారంలో శ్రీ విద్యాధరి



భక్తులకు దివ్యదర్శనం కల్పించిన అమ్మవారు

ప్రసిద్ధ వర్గల్ శంభుగిరి కొండలపై వెలసిన శ్రీ విద్యాధరి అమ్మవారు ఆదిపరాశక్తి శ్రీ మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దివ్యదర్శనం ఇచ్చారు. శ్రీ విద్యా సరస్వతి క్షేత్ర శరన్నవరాత్ర మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం తెల్లవారు జామున ఆలయ వ్యవస్థాపక చైర్మన్



బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితులు అమ్మవారికి విశేషాభిషేకం, గణపతి పూజ, సుప్రభాతం, గిరి ప్రదక్షిణ, అలంకారం, పంచ హారతులు, చతుషష్టూ పచార పూజ, రాజోప చార పూజలు, చండీ హోమం తదితర ప్రత్యేక పూజలతో పాటు సకల ఆభరణాలు, కరెన్సీ నోట్ల మాలలతో అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక చైర్మన్ సిద్ధాంతి చంద్రశేఖర శర్మ మాట్లాడుతూ మహిషాసుర సంహారంతో అమ్మవారు పూజలందుకోగా, శక్తి స్వరూపిణి శ్రీ మహాలక్ష్మి చల్లని చూపులు మనందరిపై ఉంటాయని అన్నారు. అలాగే నవరాత్ర పర్వదినాలలో దర్శిస్తే ఆ కుటుంబం సకల సంపదలతో తులతూగుతుందని ఆకాంక్షించారు.

**ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి ప్రత్యేక పూజలు**

శరన్నవరాత్ర మహోత్సవాల్లో భాగంగా వర్గల్ క్షేత్రంలో శాసనమండలి సభ్యులు డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి, గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి గుప్త, కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య గుప్త తదితరులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారిని ఆలయ వేద పండితులు శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# బతుకమ్మ చీరలను అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

-మాజీ ఎంపీపీ లింగాల నిర్మలలక్ష్మణ్



**బెజ్జంకి సెప్టెంబర్ 26(ప్రజాజ్యోతి):** ప్రపంచంలో పూలనే దేవతగా పూజించే గొప్ప సాంప్రదాయం తెలంగాణ సొంతమని, ఆడబిడ్డలు ఎంతో సంబురంగా జరుపుకునే బతుకమ్మ పండుగ వేడుకల ఏర్పాట్లలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని, బతుకమ్మ చీరలను ఆడపడుచులకు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని మాజీ ఎంపీపీ లింగాల నిర్మలలక్ష్మణ్ ధ్వజమెత్తారు. శుక్రవారం రోజు ఆమె బెజ్జంకి మండల కేంద్రంలో మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తరువాత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగను ప్రపంచానికి చాటేలా రాష్ట్ర పండుగగా జరుపుకున్నామని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 2017 నుంచి ప్రతి ఏడాది మహిళలకు బతుకమ్మ చీరలను కానుకగా అందించే కార్యక్రమాన్ని ప్రారంభించిందని, ఇది మరమగ్గ నేతన్నలకు ఉపాధి కల్పించడంతో పాటు, ఆడపడుచులకు ఆనందాన్ని కలిగించిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సాంప్రదాయాన్ని కొనసాగించడంలో విఫలమైందని విమర్శించారు. గత వారం రోజుల నుండి ప్రతి మహిళకు రెండు చీరలు ఇస్తామని, ఒక చీర ఇప్పుడు బతుకమ్మ పండుగకు, ఒక చీర సంక్రాంతి పండుగకు అని, తర్వాత మహిళా సంఘాలలో సభ్యురాలుగా ఉన్న మహిళలకే చీరలు అందిస్తామని రకరకాల వదంతులు ప్రచారం చేసి మహిళలందరిని నిరాశపరచారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు మార్పు మార్పు అని ఇంటింటికి ప్రచారం చేసి, ఈ ప్రజా ప్రభుత్వం తెచ్చిన మార్పు ఇదేనా..? అని ఎద్దేవా చేశారు. అబద్దాలతో మోసం చేసి, గద్దె నెక్కిన ప్రజా ప్రభుత్వానికి రానున్న రోజులలో భంగపాటు తప్పదని హెచ్చరించారు.

## బీసీ రిజర్వేషన్ల పై చిత్తశుద్ధి ఉంటే చట్టబద్ధత కల్పించాలి

-బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి



**బెజ్జంకి సెప్టెంబర్ 26(ప్రజాజ్యోతి):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే వెంటనే చట్టబద్ధత కల్పించాలని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజున ఆయన విలేకరులతో మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్లపై చట్టబద్ధత కల్పించాకే, ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని తెలిపారు. ఓటరు జాబితాలు తప్పుల తడాకా అని, అఖిలపక్ష సమావేశంలో తెలిపినప్పటికి వాటిని సరిచేయలేదని పేర్కొన్నారు. ఇప్పటి వరకు జీవో విడుదల చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని, ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, రిజర్వేషన్ల పై వెంటనే జీవో ఆర్డినెన్స్ జారీ చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని పాకాల మహిపాల్ రెడ్డి డిమాండ్ చేశారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

– ప్రభుత్వ ఆసుపత్రిలో బతుకమ్మ సంబరాలు నిర్వహించిన మహిళా ఉద్యోగులు

– పండుగ విశిష్టతను చాటిచెప్పిన మహిళా డాక్టర్స్





**దుబ్బాక ప్రతినిధి సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)** తెలంగాణ సంస్కృతి అద్దం పట్టే విధంగా బతుకమ్మ సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. దుబ్బాక వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళా సిబ్బంది బతుకమ్మలను పేర్చి ఒకే చోట పెట్టి ఆటలాడారు. బతుకమ్మ పండుగ విశిష్టతను తెలియజేయడంతో పాటు మహిళల ఉన్నతిని చాటిచెప్పారు. ఉదయం నుండే రంగురంగుల పూలను సేకరించి బతుకమ్మగా పేర్చి భక్తిశ్రద్ధలతో బతుకమ్మ ఆటలు ఆడుతూ తమ సంతోషాన్ని పంచుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ... ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో సిబ్బంది సంయుక్తంగా బతుకమ్మ ఆటలు ఆడడం సంతోషంగా ఉందన్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో బతుకమ్మ ఆటలు ఆడడానికి ఏర్పాటుచేసిన సూపరిండెంట్ డాక్టర్ హేమ రాజ్ సింగ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఔషధాల పంపిణీ లో ఫార్మాసిస్టుల పాత్ర కీలకం



......సురభి దయాకర్ రావు ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. మాచర్ల వెంకటరమణ



**సురభి ఫార్మసీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ ఫార్మాసిస్ట్ డే**

**గజ్వేల్ సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి)**..........అత్యవసర సమయంలో రోగులకు ఔషదాల పంపిణీలో ఫార్మాసిస్టు లేదే కీలక పాత్ర అని సురభి దయాకర్ రావు ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మాచర్ల వెంకటరమణ తెలిపారు. అంతర్జాతీయ ఫార్మాసిస్ట్ దే పురస్కరించుకొని గజ్వేల్ మండలం రిమ్మనగూడ గ్రామ సమీపంలో గల సురభి దయాకర్ రావు ఫార్మసీ కళాశాల విద్యార్థులకు క్విజ్, బెస్ట్ స్లోగన్స్, వన మహోత్సవం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మాచర్ల వెంకటరమణ మాట్లాడుతూ కళాశాల సెక్రటరీ ఎమ్మెల్సీ సురభి వానీదేవి ఆదేశాల మేరకు అంతర్జాతీయ ఫార్మాసిస్ట్ డే ను విద్యార్థులచే ఘనంగా జరుపుకొన్నామని, మారుతున్న కాలంలో అవసరానికి అనుగుణంగా ఔషధాల తయారీ, వినియోగం విపరీతంగా పెరిగిపోయిందని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యం కోసం ఔషధాల మీదనే ఆధారపడుతున్నారని, ఏ చిన్న సుస్తీ చేసినా ఏదో ఒక మందును వాడడం పరిపాటి అయి పోయిందన్నారు. ఫార్మాసిస్టు ల కఠోర శ్రమ, ప్రయత్నాల ఫలితమే ప్రజారోగ్య పరిరక్షణ అని, వారి అమూల్యమైన సేవలను ప్రజలకూ, ప్రభుత్వాలకూ గుర్తుచేయడాని కోసం ఇంటర్నేషనల్ ఫార్మాస్యూటిక ల్ ఫెడరేషన్ ప్రతి సంవత్సరం వివిధ కార్యక్రమాలు చేపడుతుంద న్నారు. ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ఫార్మాసిస్టుల పాత్ర విస్మరించలేనిదని, ప్రపంచానికి ఆరోగ్యం అందించడం కోసం అహర్నిశలు పాటు పడుతున్నది ఫార్మసిస్టులే అన్నారు. ప్రపంచవ్యాప్తంగా నానాటికీ పెరిగిపోతున్న కొత్తకొత్త వ్యాధులనూ, వైరస్‌లను దృష్టిలో ఉంచుకొని, దానికి తగినట్లుగా కొత్తమందులను తయారు చేయడం, నివారణా మార్గాలు కనుగొనడంలో ఫార్మసిస్టు పాత్ర కీలకమన్నారు. ప్రపంచ దేశాలకు తీసిపోని విధంగా నూతన ఔషధాల ఆవిష్కరణలో మన భారత దేశ ఫార్మసిస్టుల కృషి శ్లాఘనీయమనీ, ఔషధాల తయారీ, వాటి నాణ్యతా ప్రమాణాలను పర్యవేక్షించడం, తగిన సాంకేతిక పరిజ్ఞానంతో ఔషధాలను నిల్వచేయడం, వ్యాధిగ్రస్తులకు మందుల వినియోగ విధానం పట్ల తగిన సూచనలు, సలహాలు అందజేయడం, వాటి దుష్ఫలితాల పట్ల అవగాహన కల్పించడం లాంటి అనేక విషయాల్లో ఫార్మాసిస్టు పాత్ర విస్మరించలేనిదన్నారు. ఔషధాన్ని ఏ మోతాదులో ఎలా వినియోగించుకోవాలో ఫార్మసిస్టులే అవగాహన కల్పించగలరని, రోగికి వైద్యునికి మధ్య ఒక సంధానకర్తగా వ్యవహరించి, ప్రజారోగ్య పరిరక్షణలో తన భూమికను ఫార్మాసిస్టు బాధ్యతాయుతంగా నిర్వర్తిస్తాడని కొనియాడారు. చెట్లు నాటి పర్యావరణాన్ని కాపాడాలి.. ప్రపంచ మానవాళి మనుగడకు చెట్లే జీవనాధారమని, వాటిని నరికి వేయకుండా చెట్లను పెంచాల్సిన అవసరం ఎంతైనా వుందని సురభి దయాకర్ రావు ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మాచర్ల వెంకటరమణ పేర్కొన్నారు. రోజు రోజుకు వాతావరణ కాలుష్యం పెరిగి మానవాళి మనుగడకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని, జీవకోటి మనుగడకు చెట్లే ఆధారమని, ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా చెట్లు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవడానికి తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని సూచించారు. కళాశాలలో ప్రతి సంవత్సరం వన మహోత్సవం నిర్వహించి విద్యార్థులు, కళాశాల సిబ్బంది చెట్లు నాటడం జరుగుతుందని, వృక్షాలను మనం రక్షిస్తే అవి మానవాళిని రక్షిస్తాయని, విద్యార్థి దశ నుండే చెట్లు నాటడం ఒక బాధ్యతగా తీసుకొని బావి తరాలకు కాలుష్య రహిత సమాజాన్ని అందించాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్, స్లోగన్ పోటీలను నిర్వహించారు.ఘనంగా బతుకమ్మ పండుగ వేడుకలు... తెలంగాణ సంస్కృతికి అద్దంపట్టే విధంగా జరుపుకొనే బతుకమ్మ పండగ వేడుకలను శుక్రవారం కళాశాలలో ఘనంగా నిర్వహించారు. కళాశాల సిబ్బంది, విద్యార్థులు తీరొక్క పూలతో అందంగా బతుకమ్మలను తయారు చేసి కళాశాల ఆవరణలో బతుకమ్మ పాటలు పాడుతూ ఆడుకున్నారు. దేశ వ్యాప్తంగా పూలను పూజించే పండుగ ఒక్క మన తెలంగాణ లోనే అని, మహిళలకు ఎంతో ప్రీతి పాత్రమైన పండగ బతుకమ్మ పండగ అని పేర్కొన్నారు. నేటి తరం విద్యార్థులు బతుకమ్మ పండుగ విశిష్టత తెలుసుకొని భవిష్యత్ తరాలు గుర్తుంచుకునేలా జరుపు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. గణేష్, సిబ్బంది డాక్టర్ స్వాతి, సౌందర్య, సౌమ్య, నరేష్ రెడ్డి, పూజిత, భారతీ, రాజేశ్వరి, లుబ్న, అర్చన, చంద్రిక, మజీద్, కృష్ణ, అరుణ, ప్రవీణ్, కరుణాకర్, రజిత, అనీల్, లింగం తదితరులు పాల్గొన్నారు.

# కొండపాక పీహెచ్ సీని సందర్శించిన జిల్లా వైద్యాధికారి

**కొండపాక, సెప్టెంబరు 26 ... ప్రజా జ్యోతి...** కొండపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనరాజు శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఉద్యోగుల హాజరు పట్టికను రికార్డులను పరిశీలించారు.అనంతరం ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న ఆరోగ్య కార్యక్రమాలను, ఫ్రైడే డ్రై డే కార్యక్రమం గురించి అడిగి తెలుసుకున్నారు. ఫార్మసి గది, ల్యాబ్ పనితీరును ఆయన పరిశీలించారు. వర్షాల ప్రభావం వల్ల వాతావర ణ మార్పుతో సంభవిస్తున్న, జ్వరాలు, దోమ కాటు ద్వారా సంభవి స్తున్న మలేరియా, డెంగ్యూ వ్యాధులను కలుషిత మీరు తాగడం వల్ల సంభవించే అతిసారం నీళ్ల విరోచనాలు వాంతులు, అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని, క్షేత్రస్థాయిలో జర సర్వేను నిర్వహిం చి, రక్త నమూనాలు సేకరించి వారికి తగిన చికిత్స అందించాలని సూచించారు. అవసరం ఉన్నచోట్ల మెడికల్ క్యాంపులు నిర్వహించా లని, క్షేత్రస్థాయిలో స్వస్థ నారి స్వశక్తి పరివార్ కార్యక్రమం ద్వారా ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నారని, ఆశా కార్యకర్తల ద్వారా, వారికి



అవగాహన కల్పించి, శిబిరాల వద్దకు వచ్చే విధంగా చూడాలని తెలిపారు. ఈ శిబిరాల్లో కౌమార బాలికలకు మహిళలను, వారి ఆరోగ్య సమస్యలకు సంబంధించి ప్రత్యేక వైద్య నిపుణుల ద్వారా చేసే పరీక్షలను సద్వినియోగపరుచుకునేలా చూడాలని సూచించారు. వైద్య సిబ్బంది ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి సమయపాలన పాటించాలని తెలిపారు.కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## లోకమాతకు కుంకుమార్చన



**చిన్నకోడూరు సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):** శరన్నవరాత్రి ఉత్సవాలు మండల వ్యాప్తంగా అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం నాడు అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన కార్యక్రమం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు కుంకుమ, అక్షింతలు, పసుపు సమర్పించి కుటుంబ సౌఖ్యం, ఆరోగ్యం, సంతానం, ఐశ్వర్యం కోసం అమ్మవారిని ప్రార్థించారు. మండపాల వేదికలపై పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజ లు జరిగాయి. నిర్వాహకులు భక్తులకు ప్రసాదం పంపిణీ చేసి, అన్ని ఏర్పాట్లు సక్రమంగా నిర్వహించారు. భక్తులతో అమ్మవారి మండపాలు కిటకిటలాడా యి. మండల కేంద్రమైన చిన్నకోడూరు లోని నాయకమ్మ దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా 27 వ వార్షికోత్సవం సందర్భంగా నేషనల్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో కుంకుమార్చనతో పాటుగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గోనేపల్లి గ్రామంలో డైనమిక్ యూత్ ఆధ్వర్యంలో కుంకుమ పూజ నిర్వహించారు.

## ముట్రాజ్ పల్లి లో ఘనంగా చాకలి ఐలమ్మ విగ్రహం ఆవిష్కరణ



**గజ్వేల్ సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి)** తెలంగాణ వీర వనిత , వీర నారి చాకలి చిట్యాల ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ముట్రాజ్ పల్లి చౌరస్తాలో ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు ఎల్లేష్, శ్రీధర్, ప్రశాంత్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ ఉద్యమంలో ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. ఐలమ్మ జయంతి సందర్భంగా వారి ఉద్యమ స్ఫూర్తిని స్మరించుకున్నారు. తెలంగాణ మహిళా శక్తికి బహుజన ధీరత్వానికి చిట్యాల ఐలమ్మ ప్రతీకగా నిలిచారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమంలో వారి పోరాటా స్ఫూర్తి ఎందరో తెలంగాణ ఉద్యమకారులకు స్ఫూర్తిదాయకమన్నారు, ప్రజా వ్యతిరేక పాలనపై దిక్కారాన్ని ప్రకటించిన చాకలి ఐలమ్మ ప్రతిఘటన తత్వం ఎల్లవేళల ఎందరో నాయకులకు ఉద్యమకారులకు ఆదర్శమని తెలిపారు. మన తెలంగాణ వీర వనిత చాకలి చిట్యాల ఐలమ్మ అన్నారు, భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాటా స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన నిప్పు కనిక మన చాకలి చిట్యాల ఐలమ్మ అని అన్నారు, పోరాటంలో చాకలి చిట్యాల ఐలమ్మ చూపిన తెగువ ప్రదర్శించిన ధైర్య సాహసాలు నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయమన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు,రజక సంఘం నేతలు, ముట్రాజ్ పల్లి రజక సంఘం అధ్యక్షుడు మెతుకు మహేష్, ప్రధాన కార్యదర్శి మెతుకు మహేందర్, ఉపాధ్యక్షుడు మహేందర్ ,రాజయ్య,యాదయ్య, బాలయ్య చంద్రయ్య బూడయ్య, మహిళలు యువకులు చిన్నారులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపిటిసి యాదయ్య మరణం తీరని లోటు





**యాదయ్య కుటుంబాన్ని పరామర్శించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి**

**తొగుట సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):** తొగుట మండల మాజీ ఎంపీటీసీ బ్రహ్మాండ్ల యాదయ్య మరణం ఆ కుటుంబానికి తీరని లోటు అని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన యాదయ్య ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎంపీటీసీగా యాదయ్య గ్రామానికి చేసిన సేవలు వెలకట్టలేనివని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నారన్నారు. అనంతరం చిక్కుడు ఆంజనేయలు మరణించిన విషయం తెలుసుకొని వారి ఇరు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆ కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పరామర్శించిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చెరుకు విజయ్ రెడ్డి, భూస నిరంజన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# కష్టాలను నమ్ముకున్న నాయకుడు బుడ్డ రమేష్



**దౌల్తాబాద్ సెప్టెంబర్ 26: ప్రజా జ్యోతి** గ్రామం యువ నాయకత్వానికి నిలయం. ఇక్కడి ప్రజల్లో విశ్వాసాన్ని, కష్టాన్ని నమ్ముకున్న ఓ సాధారణ వ్యక్తి నేడు ప్రజా ప్రీతిని గెలుచుకుంటూ, సర్పంచ్ పదవికి సిద్ధమవుతున్నారు. ఆయనే బుడ్డ రమేష్.

**టైలర్‌గా మొదలైన ప్రయాణం...**

రమేష్ జీవిత గాథ కష్టాల నుంచి ఆరంభమైంది. తన వృత్తిని టైలరింగ్‌తో మొదలుపెట్టి స్వయం ఉపాధితో ముందుకు సాగారు. చిన్నతనం నుంచే "కష్టమే మన బలం" అన్న నమ్మకాన్ని ఆచరణలో చూపించారు.

**ప్రజా సేవలో తొలి అడుగు..**

సాధారణ వృత్తి చేస్తూనే ప్రజల సమస్యలతో మమేకమవ్వడం ఆయనలో సహజ లక్షణం. ఈ గుణమే ఆయనను వార్డు మెంబర్‌గా గెలిపించింది. ప్రజలతో కలిసి ఉండడం, వారి అవసరాలు తీర్చడంలో శ్రద్ధ చూపడం వల్ల ఆయనకు గ్రామస్థుల గుండెల్లో ప్రత్యేక స్థానం ఏర్పడింది.



**కోఆపరేటివ్ డైరెక్టర్‌గా కృషి...**

వార్డు మెంబర్ అనుభవంతో రమేష్ కో ఆపరేటివ్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆర్థిక సహకార సంఘం ద్వారా ప్రజలకు సాయం చేస్తూ, రైతులు సాధారణ కుటుంబాలు ఆర్థికంగా ముందుకు సాగేందుకు కృషి చేశారు.

**స్వయం ఉపాధిలో స్థిరత్వం...**

ప్రజాసేవతో పాటు తన జీవనోపాధిని కూడా స్థిరపరుచుకోవాలనే సంకల్పంతో పెట్రోల్ బంక్ యజమానిగా మారారు. వ్యాపారంలో నిజాయితీ, సేవలో అంకితభావం ఆయనకు మరింత గౌరవం తెచ్చిపెట్టాయి.

**ప్రజలతో మమేకమైన వ్యక్తిత్వం...**

బుడ్డ రమేష్ వ్యక్తిత్వం ప్రత్యేకత ఏమిటంటే ఆయన ఎల్లప్పుడూ ప్రజలతో మమేకంగా ఉండటం. సమస్యలు చెప్పుకునే ప్రతి ఒక్కరి పట్ల ఓర్పుతో స్పందించి, పరిష్కారం కోసం కృషి చేస్తారు. అందుకే గ్రామ యువత నుండి పెద్దల వరకు ఆయనను నమ్మదగిన వ్యక్తిగా భావిస్తున్నారు.

**సర్పంచ్ పోరాటానికి సిద్ధత...**

ఇప్పుడు రానున్న రోజుల్లో దౌల్తాబాద్ సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయాలని రమేష్ పటిష్ఠ నిర్ణయం తీసుకున్నారు. "ప్రజా నమ్మకమే నా బలం, అభివృద్ధే నా లక్ష్యం" అని ఆయన చెబుతున్నారు. పంచాయతీ అభివృద్ధి, శుద్ధి నీరు, రహదారులు, ఉపాధి అవకాశాలు ఇవన్నీ తన ప్రాధాన్యతలుగా నిర్ణయించుకున్నారు.

**భవిష్యత్ దృష్టి...**

బుడ్డ రమేష్ దృష్టిలో దౌల్తాబాద్ ఒక అభివృద్ధి మోడల్ గ్రామంగా నిలవాలి. యువతను ఉపాధితో ముందుకు నడిపించాలి. ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో జీవించాలి. ప్రజల అంచనాలకు తగ్గట్లుగా, పారదర్శక పాలన అందించాలనే సంకల్పం ఆయనలో కనిపిస్తోంది.

## బిస్కెట్లతో దుర్గాదేవి చిత్రం వేసిన రామకోటి రాంరాజు

**అద్భుత కళ అని భక్తుల అభినందన వెల్లువ**

**వినూతన కళలకు శ్రీకారం చుట్టిన రామకోటి రామరాజు**



**రాయపోల్ సెప్టెంబర్ 26** ప్రజా జ్యోతి దుర్గాదేవి శరన్నవరాత్రుళ్ళో భాగంగా శుక్రవారం నాడు ఓ భక్తుడు వినూతన కళకు శ్రీకారం చుట్టి బిస్కెట్లను మాత్రమే ఉపయోగించి 8అడుగుల పొడవుతో అత్య అద్భుతంగా దుర్గామాత చిత్రం చిత్రించి భక్తులకు కనువిందు చేశారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న, అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. రామకోటి కార్యాల యంలో ఆవిష్కరించి ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మ దయ అందరికి కలగాలని కోరారు. గత 30 సంవత్సరాలనుండి ఆ భగవంతుని ఆశీస్సులతో ఎన్నో చిత్రాలను ఎన్నో రకాలుగా చిత్రించి ఆవిష్కరించానన్నారు. 2రోజులు శ్రమించి భక్తితో తయారు చేశానన్నారు. నవరాత్రులు భక్తులు భక్తి శ్రద్దలతో దుర్గాదేవిని కోలుచుకొని కోర్కెలు నెరవేర్చుకుంటారన్నారు.

## జ్వరం వస్తే నిర్లక్ష్యం చేయవద్దు

**సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంతో ఉండండి**

**హైమావతి సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి**



**గజ్వేల్ సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)**జ్వరం వస్తె నిర్లక్ష్యం చేయవద్దని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం శ్రీగిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మితంగా తనిఖీ చేయడం జరిగింది. ఓ.పి సేవలు ఏ విధంగా జరుగుతున్నాయని సిబ్బంది యొక్క హాజరు రిజిస్టర్ ను తనిఖీ చేయడం జరిగింది. హాస్పిటల్ కి వచ్చిన జ్వరపీడితులను ఉద్దేశించి మాట్లాడుతూ... సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తతో ఉండాలని జ్వరం ను నిర్లక్ష్యం చేయవద్దని అది ప్రాణానికి ముప్పు అవుతుంది.ఈమధ్య డెంగ్యూ, విష జ్వరాలు ప్రబులుతున్నాయని ప్రజలందరూ అప్రమత్తతో ఉండి దగ్గరలో ఉన్న హాస్పిటల్ లో చూపించుకోవాలని సూచించారు.సిబ్బంది సమయ పాలన పాటించాలనీ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనీ లేనిచో కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ బల్వీర్ సింగ్. సిహెచ్ఓ కాసిం ఎంపీహెచ్ఓ సురేందర్ శ్రీలత ఫార్మసి ఆఫీసర్ మమత హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు, విద్యార్థులను ప్రభుత్వ కళాశాలలోనే చేర్పించాలి





-ప్రిన్సిపాల్ ఎ.దేవస్వామి

**బెజ్జంకి సెప్టెంబర్ 26(ప్రజాజ్యోతి):** తల్లిదండ్రులు, విద్యార్థులను ప్రభుత్వ కళాశాల్లోనే చేర్పించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎ. దేవస్వామి కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఏ.దేవస్వామి ఆధ్వర్యంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ప్రభుత్వ కళాశాలల్లోనే మౌళిక వసతుల కల్పనతో పాటు, అనుభవం కలిగిన అధ్యాపక బృందం విద్యాబుద్ధులు భోదిస్తారని అన్నారు. విద్యార్థులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలపై తల్లిదండ్రులకు వివరించడం జరిగింది. విద్యార్థుల తల్లిదండ్రుల సలహాలు, సూచనల మేరకు మెరుగైన విద్య, సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. అనంతరం కళాశాల విద్యార్థినిలు "బతుకమ్మ సంబరాల"ను ఘనంగా నిర్వహించడం జరిగింది. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా సాంప్రదాయ దుస్తులు ధరించి, బతుకమ్మలను పేర్చి, ఆట, పాటలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ సమావేశంలో అధ్యాపకులు బాల భాస్కర్, ఎన్.శివకుమార్, సిబ్బంది ఆంజనేయులు, రాజు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొండపోచమ్మ సాగర్ సందర్శనను పూర్తిగా నిషేధించడం జరిగింది

**మీ పిల్లలు జాగ్రత్త, పిల్లల పై ఓ కన్నేసి ఉంచండి, పిల్లల బాధ్యత తల్లిదండ్రులదే**

**కొండపోచమ్మ సాగర్, మల్లన్న సాగర్, ప్రాజెక్టుపై వెళ్లకుండా స్టాపర్స్ ఫ్లెక్సీలు, పోలీస్ బందోబస్తు తో పెట్రోలింగ్ ఏర్పాటు చేయడం జరిగింది**

**గజ్వేల్ ఏసిపి నరసింహులు**



**గజ్వేల్ సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)**దకొండపోచమ్మ సాగర్, మల్లన్న సాగర్, ప్రాజెక్టుపై వెళ్లకుండా స్టాపర్స్ ఫ్లెక్సీలు, పోలీస్ బందోబస్తు తో పెట్రోలింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని గజ్వేల్ ఏసిపి నరసింహులు అన్నారు.ఈ సందర్భంగా సందర్భంగా ఏసీపి మాట్లాడుతూ కొండపోచమ్మ సాగర్ మల్లన్న సాగర్, ఎక్కే ప్రదేశాల లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలు పోలీసుల సలహాలు సూచనలు తప్పకుండా పాటించాలని తెలిపారు. ప్రాజెక్టు లోపటికి దిగడానికి ఎవరికి కూడా అనుమతి లేదని తెలిపారు, ఒంటరిగా ఫ్రెండ్స్ తో పిల్లలను ఈతకు పంపవద్దని తెలిపారు. పిల్లల గురించి తల్లిదండ్రులు సమయం కేటాయించాల న్నారు.కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన భాధ్యత తల్లిదండ్రులపైనే ఉందన్నారు. ఏదైనా ప్రమాదం జరగకముందుకు జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు. స్నేహితులతో కలిసి దూరప్రాంతాలకు పంపకండి.ప్రత్యేకంగా పండుగ దినాలు సెలవు రోజులలో జిల్లాలో ఉన్న ప్రాజెక్టుల వద్ద పెద్దపెద్ద చెరువుల వద్ద పెట్రోలింగ్ బ్లూ కోల్ట్స్ సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. ప్రాజెక్టుల వద్ద హెచ్చరిక బోర్డ్స్ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగింది ప్రాజెక్టులోకి దిగడం పూర్తిగా నిషేధించడం జరిగింది, ఎవరైనా ప్రాజెక్టులోకి దిగి చేపలు పట్టడానికి ప్రయత్నిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ములుగు ఎస్ఐ విజయ్ కుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలో విద్య

**డి. ఐ.ఈ.ఓ. రవీందర్ రెడ్డి**

**మిరుదొడ్డి, సెప్టెంబర్26, ( ప్రజా జ్యోతి ) :** ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన విద్యను బోధించడం జరుగుతుందని డిఐఈఓ రవీందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మిడిదొడ్డి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతిరోజు విద్యార్థులు కళాశాలకు హాజరుకావాలని, ఎఫ్ ఆర్ ఎస్ ద్వారా హాజరు శాతం పెంచాలని సూచించారు. అదేవిధంగా తల్లిదండ్రులు పిల్లలను ప్రతిరోజు కాలేజీకి హాజరయ్యేలా చూడాలని కోరారు. అదేవిధంగా పై అధికారులతో మాట్లాడి కళాశాల సమయానికి బస్సు సౌకర్యాలు సమయానుకూలంగా నడిచే విధంగా మాట్లాడుతానని హామీ ఇచ్చారు. కళాశాల అధ్యాపక బృందం విద్యార్థుల యొక్క బాధ్యతలను తీసుకొని సక్రమంగా క్లాసులకు వచ్చే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శారద, విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.



## చాకలి ఐలమ్మను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలి

**కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకులు చిలుకూరి మహేందర్ రెడ్డి**



**గజ్వేల్ సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)**దొరల భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసిన చాకలి ఐలమ్మ త్యాగం మరువలేనిదని కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకులు చిలుకూరి మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామంలోని గాంధీ చౌరస్తా వద్ద చాకలి ఐలమ్మ 130 వ జయంతి వేడుకలలో భాగంగా రజక సంఘం ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు అందరూ కలసి ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం అలుపెరుగని పోరాటం చేసి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన ధీర వనిత, మహిళా లోకానికి స్ఫూర్తి నిచ్చిన ఐలమ్మ అన్నారు. ఈ భూమి నాది, ఈ పంట నాది, దొరఎవ్వడు అంటూ దొర గుండెల్లో వణుకు పుట్టించిన నిప్పు కణిక, తన చేతికొచ్చిన పంటను ఇంటికి చేర్చి విజయం సాధించినదని వారి పోరాటం స్ఫూర్తిదాయకమని,ఐలమ్మను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మధు, మల్లేశం, మనోహర్, బంగారి,, సుధాకర్ రెడ్డి, పుల్లయ్య, బొల్లు పెద్దలు, కృష్ణ, భాస్కర్, మహేంద్రర్, శ్రీను గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పంటల సర్వే వేగవంతం చేయాలి

**.... ఏ డి ఏ మల్లయ్య**



**మిరుదొడ్డి, సెప్టెంబర్ 26, ( ప్రజా జ్యోతి ) :** రైతుల వేసిన పంటల వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని దుబ్బాక ఏ డి ఏ మల్లయ్య సూచించారు. శుక్రవారం అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో వర్షాకాలంలో సాగుచేసిన పంటలను పరిశీలించి, క్రాప్ బుకింగ్ వివరాల నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ సర్వే నంబర్ ప్రకారంగా రైతులు ఏ పంటలు వేశారు అనే వివరాలను తప్పనిసరిగా వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్ర స్థాయి లో పరిశీలించి నమోదు చేయాలని సూచించారు. దీని ద్వారా పంటలు విక్రయించే సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని సూచించారు. పంటల వివరాల నమోదులో రైతులు ఏ ఈ ఓ లకు సహకరించి సర్వే పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఓ సత్యాన్వేష్, ఏఈఓ సాయి కుమార్, పలువురు రైతుల తదితరులు పాల్గొన్నారు.